THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 327 ** హైద్రాబాద్, మంగళవారం, 14-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకు | 7-00 |
| విడిగాపి | 7 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

Public Relations, Hyd.

## మహబూబ్‌గంజ్ బియ్యం వ్యాపారి అరెస్టు

హైదరాబాదు, డిసెం 18

ప్రభుత్వం నిర్ణయించిన కంట్రోలు ధరకన్నా ఎక్కువ రేటుకు బియ్యాన్ని విక్రయించినందుకు మహబూబ్‌గంజ్ హోల్ సేల్ బియ్యం వ్యాపారి గంగారామ్‌ను భారత రక్షణ నిబంధనల కింద పోలీసులు అరెస్టుచేశారు.

కంట్రోలు ధర క్వింటల్ రు. 70 ఉండగా ఈతను క్వింటల్ రు. 88కి విక్రయించాడు. గంగారామ్ ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నాడు. పోలీసు దర్యాప్తు కొనసాగుతున్నది.

# గోధుమ జొన్నలకు మారుగా కేంద్రానికి బియ్యం సరఫరా



ఈ నెల 11వ తేదీన రామచంద్రపురంలో మెదక్ జిల్లాపరిషత్తు చైర్‌మెన్ జాతీయ రక్షణనిధికై లక్ష రూపాయల చెక్కును ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి అందజేశారు.

## లక్షలేక 2 లక్షల టన్నుల మేరకు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సంసిద్ధత

### ఈ యేడు ఆహారధాన్యాల ఉత్పత్తిలో 8 లక్షల టన్నుల లోటు సంభవమని ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెం 18

జొన్నలను ఇచ్చే పక్షంలో వానికి ప్రత్యామ్నాయంగా ఒకటినుండి రెండులక్షల టన్నుల బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ సరఫరా చేయగలదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పత్రికా ప్రతినిధులకు ఈ విషయాన్ని చెప్పారు. గడచిన మూడు నెలలనుండి రాష్ట్రంలో కాటక పరిస్థితులు నీర్వడినప్పటికీ కాము కేంద్రానికి బియ్యం సరఫరా కాకై ఈ ప్రతిపాదన చేశామన్నారు నవంబర్ నెలలోనైతే కోడు అంగుళాల వర్షంకురిస్తే వర్షాలపై ఎక్కువగా ఆధారపడే పంటలు అంతగా దెబ్బతినకపోయేవని అన్నారు. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం ఉత్పత్తి 40 లక్షల టన్నులుండెనని అది ఈ సంవత్సరం 31 లక్షలుండగలదని అన్నారు. ఒక్క వరిపంటే కాక జొన్నలు సజ్జలవంటి పంటల ఉత్పత్తి 8 లక్షల టన్నులకు తగ్గగలదని గత సంవత్సరం వీని ఉత్పత్తి 22 లక్షల టన్నులుండెనని ఈయేడు వేరుసెనగ పంట గూడా పూర్తిగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశుకు కాటక పరిస్థితుల మూలకంగా నీర్వడిన ఆహార ధాన్యాల కొరతను లక్షటన్నుల గోధుమ లేక జొన్నల సరఫరావల్ల సర్దుకొనవచ్చని, కేంద్రం ఇచ్చే ఈ ధాన్యానికి మారుగా బియ్యాన్ని సరఫరా చేయగలమని ముఖ్యమంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఈయేడు కేంద్రానికి ఆహార ధాన్యాల సరఫరాచేసే స్థితిలో లేదన్నారు. దెల్టాజిల్లాలలో మిల్లర్లనుండి బియ్యం నూటికి నూరుపాళ్లు ప్రభుత్వం సేకరించగలదని హైదరాబాద్, విశాఖపట్టణాలలో చట్టబద్ధమైన లేవీ లెవీ ప్రవేశపెట్టబడుతుందని కొన్ని జిల్లాలలో వరిపండించేవారిపై లెవీ విధించబడదని వీరు ప్రతికా ప్రతినిధులకు తెలిపారు.

ఒక్కసారిమిల్లు రెమిషన్ వల్ల ఈయేడు రెండు లక్షల రూపాయల ఆదాయం రాష్ట్రప్రభుత్వానికి తగ్గుతుందని ఇంకా తక్కువ బుణాల వసూళ్ళు నెన్నుపన్నుల వసూళ్లు ఆవబడుతాయని, ఆదాయాలలో పక్షపాతమే కాకై అనుమతింపబడదని చెప్పారు.

---

## సాంకేతిక నైపుణ్యం అవసరంలేని ఉద్యోగాలు

### మాజీ సైనికులకు సంపాదించే ప్రయత్నం

న్యూఢిల్లీ, డిసెం 18

పరిశ్రమలలోని ఉద్యోగాలలో కొంతశాతం మాజీ సైనికులకోసము కేటాయించాలని భారత మాజీసైనికులు లీగ్ సీనియర్ ఉపాధ్యక్షుడు లెఫ్టినెంటు జనరలు డి-ఆర్-థాపర్ పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఆవిజ్ఞప్తితో ఆయన యిలా అన్నారు. "ఈ నేటి సైనికుడు" రేపటి మాజీ సైనికుడు కాగలడు- అట్టి మాజీ సైనికులసంఖ్య సాలుకు 40,000 దాకా వుంటుంది. కొన్నిచర్యలు అమలు జరిపినట్లయితే, మాజీ సైనికులకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించవచ్చు- మాజీ సైనికులను పరిశ్రమలలో కార్మికులుగా చేర్చుకోవచ్చును- ప్రయివేటు రంగంలోని పారిశ్రామికులు తమవద్దనున్న ఉద్యోగాలలో నూటికి 5 వంతులు మాజీ సైనికులకు కేటాయించేవఱకూ, పబ్లికురంగంలోని పరిశ్రమలలో నూటికి 10 వంతుల ఉద్యోగాలు వాటికి కేటాయిస్తే, భారి నిరుద్యోగ సమస్య చాలవకూ పరిష్కారము కాగలదు.

---

## 11వ రేడియో సంగీత సమ్మేళనం

### రాష్ట్రపతి రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 18

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు 11వ రేడియో సంగీత సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేశారు. కర్ణాటక, హిందుస్థానీ సంగీతాల్ని సమ్మిళితం చేయాల్సిన అవశ్యకతను వివరించారు.

ఎ. ఐ. ఆర్. ప్రతిపాదించిన సంగీత సమ్మేళనాల జరుపుకుండటాన్ని ప్రశంసించారు. పూర్వంరాజులు మహారాజుల పోషకత్వంపై ఆధారపడే సంగీతము నేడు ప్రజల పోషకత్వానికివచ్చిన పదని ప్రజలలో సంగీత విద్యాంసులను ఎ. ఐ. ఆర్. పన్నిహితపరచుటకు తోడ్పడుతున్నదని కేంద్ర సమాచార ప్రసార శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను ఆహ్వానిస్తూ పేర్కొన్నారు

## భారతీయ ఆయుధ సామగ్రి నాణ్యత

న్యూఢిల్లీ డిసెం 18

మనదేశంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలోను ప్రభుత్వ కర్మాగారాలలోను తయారయిన ఆయుధాలు సైనిక సామగ్రి నాణ్యమైనదని ఏ ఇతర దేశాలలో తయారయ్యే సరుకులకు తీసిపోదని పాకిస్తానుతో జరిగిన 21 రిజాల సాయుధ ఘర్షణలో నిరూపితమైంది.

ఇటీవల రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి ఎ-ఎం- థామస్ లాహోర్, సియాల్‌కోట్ విభాగాలలోని అగ్రస్థావరాల సందర్శించినప్పుడు అక్కడి సైనికులు తమ విషయాన్ని తెలిపారు.

....

## జాతీయ రక్షణనిధికి రు 41 వేలు

అలహాబాద్, డిసెం 18

అలహాబాదుజిల్లా కాంగ్రెసుకమిటీ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్‌కు జాతీయరక్షణనిధికి రు. 41 వేల విరాళాన్ని నేడు అందిచ్చారు. ఇక్కడికి 24 మైళ్ళదూరంలోగల భార్వారీలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెసు అధ్యక్షునికి ఈనిధి సమర్పించబడినది.

## వరంగల్‌లో ఆర్.టి.సి బస్సు ప్రమాదం

### ఒక విద్యార్థి మృతి, గాయపడిన ముగ్గురిలో ఇద్దరికి ప్రమాదస్థితి

హైదరాబాదు, డిసెం 18

ఇక్కడికి వంద మైళ్ళదూరంలో గల వరంగల్‌లో నేటి మధ్యాహ్నం జరిగిన బస్సు ప్రమాదములో ఒక విద్యార్థి మరణించాడు, ముగ్గురు గాయపడినారు. గాయపడిన విద్యార్థులలో ఇరువురిస్థితి తీవ్రంగాఉంది.

ప్రయాణికులుతిండిఉన్న ఆర్.టి.సి బస్సులోకి విద్యార్థుల సమూహము ఎక్కినదని వారిలో కొందరు ఫుట్ బోర్డుపై నిలబడి వారని బస్సు ఒక మలుపు తిరుగుతుండగా ఫుట్ బోర్డుపై గల విద్యార్థులు రోడ్డు ప్రక్కనగల ఎలక్ట్రిక్ స్థంభానికి గుద్దుకొని నల్గురు క్రిందపడినవారని వారిలో ఒకరు వెంటనే చనిపోయాడని తెలుస్తున్నది. గాయపడిన మిగతా ముగ్గురు ఆస్పత్రిలోచేర్చబడినారు.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ చైర్‌మన్ శ్రీ వి.వి. రాజు, ఆర్.టి.సి. ట్రాఫిక్ మేనేజర్‌ను వెంటనే వరంగల్ వెళ్ళి ఈ సంఘటనను దర్యాప్తు చేయుమని కోరారు.

## పరిశ్రమలు సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

బెంగుళూర్, డిసెం 18

పరిశ్రమలు మనదేశంలో లభించే సాంకేతికజ్ఞుల వినియోగించుకొని అభివృద్ధిని సాధించాలని పరిశ్రమలు మరియు భారీ ఇంజనీరింగ్ మంత్రి టి-ఎన్- సింగ్ నేడు సలహా ఇచ్చారు. భారతీయ స్టాండర్డ్సు తొమ్మిదవ సదస్సుకు అధ్యక్షతవహిస్తూ శ్రీ సింగ్ అన్నిరంగాలలో మనదేశం స్వయం ఆధారితం కావాలని స్వయం సమృద్ధతను సాధించాలని ఈ లక్ష్యసాధనకై నిరంతరంకృషి చేయాలనికోరారు-

మన ఉత్పత్తుల నాణ్యతలోని మూడుస్థాయిలను సమన్వయ పరచాలని ఇవి కంపెనీస్టాండర్డు జాతీయ స్టాండర్డు అంతర్జాతీయ స్టాండర్డని సూచించారు-

## ఉపయోగించిన రైల్వే టికెట్లు తిరిగి అమ్మకం

### పోలీసుశాఖవారిచే రైల్వేఉద్యోగుల పట్టుపడి

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఒకసారి వుపయోగించిన మూడవ తరగతిరైల్వే టికెట్లకుతిరిగి అమ్ముతూ, క్రమపద్ధతిలో పెద్దఎత్తునవ్యాపారము సాగిస్తున్న ఉదంతాన్ని కేంద్ర నేరవిచారణ సంస్థకుచెందిన ప్రత్యేక పోలీసుశాఖవారు యిటీవలే కనుగొన్నారు.

ఒక రైల్వేస్టేషనులో బుక్కింగు గుమాస్తాలు ఒకసారి వుపయోగించిన మూడవతరగతి రైల్వేటికెట్లనుతిరిగి అమ్ముతున్నారన్న సమాచారము తెలియ వచ్చినందున, ప్రత్యేక పోలీస్ శాఖఉద్యోగులు. ఆస్టేషనుకు వెళ్ళిఒక ప్రయాణికుని చేత మూడవ తరగతి టికెట్లు కొనిపించి చూడగా, అది ఒకసారి వుపయోగించిన టికెట్లని ధృవపడింది.

స్థానిక మేజిస్ట్రేటువద్ద సోదా అనుమతి పత్రాన్ని పొంది, ప్రత్యేకపోలీస్ శాఖవారు ఆరైల్వేస్టేషనులోనిబుక్కింగ్ ఆఫీసును సోదాచేయగా, అక్కడి బుక్కింగు గుమాస్తావద్ద ఒకసారి వుపయోగించిన 11 టికెట్లు దొరికాయి- ఆస్టేషనులోని రిజర్వుడు టికెట్లు అంతకు ముందు ఒకసారి అమ్మడము జరిగిందని తేలింది. బుక్కింగు క్లర్కును కస్టడీలోకి తీసుకుని ఆయనపైన కేసు నమోదు చేశారు.

## బొకారోకర్మాగారానికి కోసిగిన్ చే శంకుస్థాపన

### భారత ప్రధాని ఆహ్వానింపగలరు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

రానున్న మూడునాల్గు నెలలలోరు 770 కోట్ల ఖర్చుతో నిర్మింపబడు బొకారో ఉక్కుకర్మాగారానికి సోవియటు ప్రధాని ఎ. కోసిగిన్‌శంకుస్థాపన చేస్తారు,

సోవియట్ రాయబారి బెడిక్టోవ్ నుండి ఈ ప్రాజెక్టు రిపోర్టునస్వీకరిస్తూ కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి శాస్త్రెంటులో ఆయాలుతో చర్చలను జరుపడానికివెళ్ళినప్పుడు కోసిగిన్ మ భారతదేశానికి వచ్చి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయుమని కోరగలని తెలిపారు.

బొకారో ఉక్కుకర్మాగారం తొలిదశలో 1.7 మిలియన్ టన్నులఉక్కును ఉత్పత్తి చేస్తుంది. పాల్గవ ప్రణాళికలోగానే ఈ ప్రథమ దశపూర్తిఅవుతుంది. ఈకర్మాగారం విస్తరింపబడి తర్వాతికాలంలో సాలీనా నాల్గుమిలియన్ టన్నుల ఉత్పత్తిని అందుకోగలదు.

---

## తాష్కెంట్‌కు చ్యవన్ గూడా వెళ్లుతారు

న్యూఢిల్లీ, డిసెం 18

ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో తాష్కెంటులో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జరిపే సంప్రదింపులకు రక్షణమంత్రి వై. బి. చ్యవన్ హాజరు కాగలరని అధికారికంగా తెలుస్తున్నది.

యుద్ధవిరమణ స్థిరీకరణ ఆగస్టు 5వ తేదీనాటి స్థావరాలకు ఉభయ దేశాల వ్యాల ఉపసంహరణను అయూబ్-ప్రధానిశాస్త్రి చర్చించగలరు. ఈచర్చలలో రక్షణమంత్రి చ్యవన్ ప్రధానికి సహాయకారిగా ఉంటారు.

## విశ్వ విద్యాలయాల బిల్లును ప్రభుత్వం సవరింపబోదు

### ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెం 18

గవర్నర్ ఆమోదాన్ని పొందవలసి ఉన్న ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల బిల్లులో ఎట్టిమార్పులను ప్రభుత్వం తలపెట్టడంలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి స్పష్టపరిచారు.

సెలక్టుకమిటీసవరించి రాష్ట్రశాసన సభ, మండలి ఆమోదాన్ని పొందిన ఈబిల్లు విశ్వ విద్యాలయాల స్వయంపాలనా ప్రతిపత్తిని హరించి వేసేదిగా ఉన్నదనడం సరికాదని విశ్వ విద్యాలయాల సైనందిన వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం ప్రభుత్వ ఉద్దేశంకాదని ముఖ్యమంత్రి అన్నారు

కేంద్రవిద్యామంత్రి ఎం.సి. చాగ్లా బహుశః ఈబిల్లును పూర్తిగాపరిశీలించి ఉండక పోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

సక్రమమైన న్యాయవిచారణ వల్ల సముచితమని స్పష్టమైన ప్రభుత్వము వైస్ ఛాన్సలర్‌ను తొలగించుటకు ఈ బిల్లులో అవకాశం కల్పించబడినదని విద్యకు సంబంధించిన ప్రధానవిభాగాలలో ఆదేశాలకు బదులు సెనెటుకు సూచనలు ఇచ్చే అధికారాన్ని గూడా ఈబిల్లుసర్వోన్నతాధికారికి ఇస్తున్నదనిదీనిలో అపాధారణాంశం ఏమీలేదని ముఖ్యమంత్రి వివరించారు.

....

## అన్ని రంగాలలో స్వయం సమృద్ధతా సాధన

### కాంగ్రెసు అధ్యక్షుని ఉద్బోధ

అలహాబాద్, డిసెం 18

అన్ని రంగాలలో స్వయం సమృద్ధతను సాధించడానికి ఫ్యాక్టరీలలోను, పొలాలలోను ప్రజలు కష్టించి పని చేయాలని కాంగ్రెసుఅధ్యక్షులు కామరాజ్ ఇక్కడ ఉద్బోధించారు.

స్వరాజ్యభవన్‌లో కాంగ్రెసుకార్యకర్తల సమావేశంలో కామరాజ్ ప్రసంగించారు. దేశంయొక్క వాస్తవమైన సంపద ప్రజలు అధికోత్పత్తిని సాధించడంలోనే ఉన్నదని కష్టించి పని చేయమనికి సమాజంలో తగుస్థానంలభిస్తుందని కాంగ్రెసు ప్రభుత్వపు ఆర్థికకార్యక్రమ లక్ష్యం దీనిని సాధించడం కొరకేనని కామరాజ్ తెలిపారు.

## శాస్త్రపరిశోధన నిమిత్తం 12 మందికి ఫెలోషిప్పులు

### విశ్వవిద్యాలయ గ్రాంట సంఘం మంజూరి

న్యూఢిల్లీ, డిసెం 18

శాస్త్రపరిశోధన కొనసాగించేందుకు 1965-66వ సంవత్సరానికిగాను ఫెలోషిప్పులు ఇచ్చే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్లసంఘం 12మంది అభ్యర్థులను ఎన్నికచేసింది. వీరిలో ముగ్గురికి సీనియర్ ఫెలోషిప్పులు, 9మందికి జూనియర్ ఫెలోషిప్పులు లభించాయి. సీనియర్ ఫెలోషిప్పులకింద నెలకు రు 500లు, జూనియర్ ఫెలోషిప్పు కింద నెలకు 800లు ఇస్తారు.

సీనియర్ ఫెలోషిప్పులు లభించిన వారిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ వి.జి. పుష్పలూరి(భౌతిక విజ్ఞానశాస్త్రజ్ఞ) జూనియర్ ఫెలోషిప్పులు లభించిన వారిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికిచెందిన శ్రీ బి.ఎ.ఎస్. శర్మ (రసాయనిక శాస్త్రం) కుమారి ఆర్. మాధవి (జంతు శాస్త్రం) కూడా ఉన్నారు.

## సిక్కిం సరిహద్దులో భారత చైనా సైనికులమధ్య కాల్పులు

న్యూఢిల్లీ, డిసెం 18

ఉత్తర సిక్కింలో సెసిలాసు వాయవ్యంగా మూడు మైళ్ల దూరంలో భారత గస్తీ దళం, చైనా సైనికులమధ్య మూడు గంటలసేపు జరిగిన కాల్పులలో చైనీయులకు గమనార్హమైనస్థంకలిగినదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. 12వతేదీ మధ్యాహ్నం ఈ ఘర్షణ జరిగింది. భారత సైనికులకుగూడా కొంత నష్టం కలిగినదని ఇంకా పూర్తి వివరాలు అందలేదని చెప్పబడుతున్నది. సిక్కిం భూభాగంలోకి చైనీయులు 12వ తేదీన చొచ్చుకొనివచ్చి కాల్పులు ప్రారంభించగా భారత గస్తీ సైనికులు ఎదురు కాల్పులు జరిపారు. చైనీయులు ఈ కాల్పులలో శతఘ్నుల ఉపయోగించారు.

.....

## దక్షిణ- ఉత్తర రైల్వేల సంప్రదింపుల సంఘం

న్యూఢిల్లీ, డిసెం 18

దక్షిణ, ఉత్తర రైల్వేలకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షతక్రింద ఇక్కడ సమావేశమైంది. కేంద్ర రైల్వేశాఖస్టేటుమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్, ఉపమంత్రి శ్రీ పామ్ నాథ్, రైల్వేబోర్డుసభ్యులు, పైరెండు రైల్వేల జనరల్ మేనేజర్లు, అనేకమంది పార్లమెంటుసభ్యులూ యీసమావేశానికి హాజరైనారు.

రైల్వేల ఆధునికీకరణలో సాధించిన ప్రగతినిముందుతరాలవారికి తెలియచెప్పేందుకు పాంబన్ బ్రిడ్జి, రైలు పెట్టెలు, సరుకులపెట్టెలలో, ఒక ప్రదర్శనాన్ని ఏర్పాటుచేయాలని ఒకపార్లమెంటుసభ్యుడు సూచించారు. రెండు భూగర్భ, ఢిల్లీలమధ్య ఒక మీటరు గేజి రైలును నడపాలని మరొక సభ్యుడు సూచించారు.

## పశ్చిమ గోదావరి జిల్లాలో విస్తృతంగా రెండవ పంట

### పది వేల ఎకరాలలో తైచుంగ్ నేటిపు పండించుటకు నిర్ణయం

తాడేపల్లిగూడెం, డిసెం 18

పరిస్థితులన్నీ సక్రమముగా ఉంటే పశ్చిమ గోదావరి జిల్లాలో పండిన రెండవ పంట నుండి 50 లక్షల బస్తాల బియ్యంఎగుమతిచేసేవీలుకలుగుతున్నది

ఇంతవరకూ దెల్టా ప్రాంత భూములలోనే రెండవ పంట వేసేవారు. కాని ఈసారి రైతులంతా కాని నీరువారి తైచుంగ్ నేటిపు జాతి వరి పండించడానికి కృషిచేస్తున్నారు.

కాని ప్రభుత్వాధికారులు ఈజాతి పంటకు దెల్టా ప్రాంతంలోని పది వేల ఎకరాల భూమిని మాత్రము ఎన్నికచేశారు. ఈమేరకుఎరువులు, క్రిమిసంహారక మందులు ఇస్తారు.

దెల్టాప్రాంతంలోని మరొక 82,582 ఎకరాల భూమిలో తక్కువ కాలంలో పండే వరి విత్తనాన్ని రెండవ పంట వేయుటకు నిర్ణయించారు.

నాట్లు జనవరి పదవతేదీకే పూర్తవుతాయని భావించబడుతున్నది.

మామూలుగా ఈ జిల్లాలో రెండు లక్షల ఎకరాల భూమిలో రెండవపంట పండిస్తారు. ఈ భూములకు ఈ సంవత్సరము కూడా నీరిస్తున్నారు. వీటిలో నాట్లు ఫిబ్రవరిలో వేస్తారు. ఈభూములలో పండిన పంటతడిసి ఎగుమతి చేయలేనుకుంటుంది.

## బొకారోకర్మాగారానికి కోసిగిన్ చే శంకుస్థాపన

### భారత ప్రధాని ఆహ్వానింపగలరు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

రానున్న మూడునాల్గు నెలలలోరు 770 కోట్ల ఖర్చుతో నిర్మింపబడు బొకారో ఉక్కుకర్మాగారానికి సోవియటు ప్రధాని ఎ. కోసిగిన్‌శంకుస్థాపన చేస్తారు,

సోవియట్ రాయబారి బెడిక్టోవ్ నుండి ఈ ప్రాజెక్టు రిపోర్టునస్వీకరిస్తూ కేంద్ర ఉక్కుగనులమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి శాస్త్రెంటులో ఆయాలుతో చర్చలను జరుపడానికివెళ్ళినప్పుడు కోసిగిన్ మ భారతదేశానికి వచ్చి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయుమని కోరగలని తెలిపారు.

బొకారో ఉక్కుకర్మాగారం తొలిదశలో 1.7 మిలియన్ టన్నులఉక్కును ఉత్పత్తి చేస్తుంది. పాల్గవ ప్రణాళికలోగానే ఈ ప్రథమ దశపూర్తిఅవుతుంది. ఈకర్మాగారం విస్తరింపబడి తర్వాతికాలంలో సాలీనా నాల్గుమిలియన్ టన్నుల ఉత్పత్తిని అందుకోగలదు.

---

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

తమ

హన్మకొండ బ్రాంచీని

(ఆంధ్రప్రదేశ్ వరంగల్ జిల్లా)

నేటినుండి: (14-12-1965)

ప్రారంభించబడుచున్నామని తెల్పుచున్నారు.

ఈ బ్రాంచీలో అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారములు నిర్వహించబడును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హైదరాబాద్ ఆంధ్ర

పి. సీతాపతిరావు
జనరల్ మేనేజర్

## అధికోత్పత్తికి ఆయకట్టు విస్తరణ అక్కరలేదు

### శ్రీ వి.కె. కృష్ణమీనన్ అభిప్రాయం

లక్నో, డిసెం 18

పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉన్నదానాన్ని దేశమంతటా సమానముగా పంపిణీ చేయుటకు ఒక జాతీయ అధికారి సంస్థ ఉండాలని నిన్న ఇచ్చట అన్నారు

దేశము అన్నిభాగాలలో పండిన పంటను సమానముగా పంచిన అది దేశమంతటికి దానావు సరిపోవచ్చునని, ఇప్పుడుకనబడుతున్నంత ఆహారాభావముండుటకు కారణములేదని ఆయన వ్యక్తపరిచారు.

ఇచ్చట ఒక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వము వంటపండు అయకట్టును ఎక్కువ చెయ్యాలని తీవ్రకృషి చేయుచున్నదికాని ఆహారకొరత సమస్యకు పరిష్కార సూత్రముఉన్న భూమిలోనే ఉత్పత్తిని ఎక్కువ చేయుటలో ఉన్నదికాని భూ విస్తీర్ణాన్ని విస్తృతపరచటంలోలేదని ఆయన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

---

## శ్రోతల అభిరుచుల గ్రహించే వ్యవస్థ ఏర్పాటు

### రేడియో కార్యక్రమాల ప్రజానురంజకంచేసే కొత్తచర్య

న్యూఢిల్లీ, డిసెం 18

శ్రోతల అభిరుచులను గ్రహించి రేడియో కార్యక్రమాల నాణ్యతను మదింపువేయడానికి ఆలిండియా రేడియో ఒక పరిశోధన సంస్థను ఏర్పరచినది. లిజనర్స్ రీసర్చి డైరెక్టొరేట్ పేర ఏర్పరచే ఈ సంస్థ కార్యాలయాలు దేశపు వివిధ ప్రాంతాలలోని ప్రధాన రేడియో స్టేషన్లలో ఏర్పరచబడుతాయి. ఈ ప్రాంతీయ కార్యాలయాలలో ఒకొక్క రీసర్చి ఆఫీసర్ ఆతనికి సహాయకులుగా సిబ్బంది ఉంటుంది. వీళ్లు ఆఫీసర్లుగా వ్యవహరించవలె ఈ సిబ్బంది శ్రోతలతో సంబంధాల కల్గిఉండి వారి అభిరుచులు పాఠశాలలకు ప్రజలలోని వివిధ వర్గాలకై రేడియో కార్యక్రమాల వాని నాణ్యత, ప్రసార సమయము గూర్చి శ్రోతల అభిప్రాయాల గ్రహిస్తాయి.

---

## వచ్చేవేసవిలో మంచినీటి కొరత

### పశ్చిమ గోదావరి జిల్లా పట్టణాల పరిస్థితి

తాడేపల్లిగూడెం, డిసెం 18

వెంటనే తగుచర్యలు తీసికోనివిడల రాలోవు వేసవి కాలములో పశ్చిమ గోదావరి జిల్లాలోని కొన్నిమునిసిపల్ పట్టణాలు, డెల్టా గ్రామాలలో తాగే నీరు దొరకక కష్టాలకు లోనుకావచ్చు.

మునిసిపల్ పట్టణాలలో కొప్పూరికి గోదావరి సమీపములో వున్నది; కాని నిడదవోలు, తాడేపల్లిగూడెము పట్టణాలు కొంత భాగం డెల్టా ప్రదేశంలోను కొంత భాగం మెరక ప్రదేశంలో ఉన్నాయి. ఈ మూడు పట్టణాలలో పంపులద్వారా మంచినీటి సప్లయి లేదు. వీటిలో రెండు పట్టణాలు కాలువ నీటిపై ఆధారపడతాయి. కాని వేసవి కాలములో ఈ కాలువలలో నీరుండదు. యేలూరు కూడా కొంత డెల్టా ప్రదేశం గాను, కొంత మెరక ప్రదేశముగా వున్నది; కాని ఈ పట్టణానికి మంచినీరు పంపుల ద్వారా సప్లయి అగుచున్నది.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ వారు సకాలములో తగుచర్యలు తీసికోనందున ఈఊరి ప్రజలు గత వేసవిలో మంచినీటి కొరకు చాల ఇబ్బందులకు లోనయ్యారు. ఈ ఊరిలోను అనేక బావులలోని నీరు ప్రాగుటకు పొత్తిగా పనికిరాదు. ఇచ్చట ప్రజలు చాలమంది వేసవిలో మంచినీటి కొరకు ఉప్పుడు తియ్యం మిల్లుల ట్యాంకులలోనినీటిపై ఆధారపడుతారు.

---

## అయూబ్ ఖాన్ న్యూయార్క్ ఆగమనం

న్యూయార్క్, డిసెం 18

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అమెరికాను సందర్శించి అధ్యక్షుడు జాన్సన్‌తో సంప్రదింపులు జరుపుటకు నిన్న ఇచ్చటికివచ్చాడు. ఇచ్చట ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కూడా ఆయన ప్రసంగిస్తాడు.

లండన్‌లో బిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్‌తో సంప్రదింపులు జరిపి పాకిస్తాన్ అధ్యక్షుడు నిన్న విమానంలో ఇచ్చటికి వచ్చాడు.

అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఊథాంట్‌తో విందారగించి నేటి మధ్యాహ్నం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తాడు.

వైట్‌హౌస్ వద్ద ఆతను అధ్యక్షుడు జాన్సన్‌తో మంగళ, బుధవారాలు సంప్రదింపులు జరుపుతాడు.

చాంద్ర విశ్వావసు నం॥
మార్గశిర కృష్ణ నవమి
తె 4-18 మఘ ఉ 11-20
రాహు 6-52 మొ: 8-22 వరకు
(శాలివాహనశకము: 23-9-1887)
14-12-1965 మంగళవారము


# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

14డిసెంబరు1965 మంగళవారం


## ప్రధానమంత్రి ఉద్ఘాటన

—0—

ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి యిటీవలి పాకిస్తాన్ దురాక్రమణ తరువాత ప్రథమ పర్యాయముగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసినారు. ఈ పర్యటన సందర్భములో ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదునే గాక నాగార్జునాసాగర్, రాజమండ్రి, విశాఖపట్టణాలను గూడ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి సందర్శించినారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరము హైదరాబాదులోను, నాగార్జునాసాగర్, రాజమండ్రి, విశాఖపట్టణాలలోను ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రికి తెలుగు ప్రజల నుండి హార్దికమైన అఖండ స్వాగతము లభించినది. హార్దికమైన స్వాగతముతో పాటు ఆర్థిక రూపములో ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రికి భూరి విరాళాలు రక్షణనిధికొరకు సమర్పించబడినవి. మన మహా నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూపలెనే శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి గూడ హైదరాబాదు నగరపు ప్రత్యేక సంస్కృతిని చూచి ముగ్ధులు కావడము, హైదరాబాదు నగరముపట్ల ప్రేమాభిమానాలు ప్రకటించి, ఉత్తర, దక్షిణ భారతాలకు హైదరాబాదును వాధిగా వర్ణించడము ముదావహమైన విషయము.

ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భములో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి కొన్ని ముఖ్యమైన విషయాలను వెల్లడించినారు; యివి మన జాతీయ, అంతర్ రాష్ట్ర సమస్యలకు సంబంధించినవని చెప్పవలెను. హైదరాబాదు నగరములో జరిగిన బహిరంగసభలో మాటాడుచు కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణ తత్వానికి, యుద్ధోన్మాదానికి, బెదరింపులకు భారత దేశము భయపడిపోదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి స్పష్టీకరించినారు. ఒక వైపున యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించుచు మరొక వైపున శాంతి సమ్మేళనం సమావేశానికి సిద్ధము కావడములో పాకిస్తాన్ ఉద్దేశ్యాలు యేమిటో అర్థము కావడములేదని. మొన్నటి పోరాటములో మనకు విజయము కలిగినదని మనము అలసత్వాన్ని, ప్రమత్తతను వహించరాదని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ఉద్ఘాటించినారు. శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ఉద్ఘాటించిన యీ విషయాలను మనము సర్వదా జ్ఞాపకముంచుకొనవలసి యుండును. పాకిస్తాన్, చైనాల ప్రమాదము శాశ్వతమైనది గనుక, యెక్కడయే సంప్రదింపులు జరిగినప్పటికిని మనము మన రక్షణ సన్నాహాలకు ప్రతిబంధకము కలుగనీయరాదు.

ఈనాడు అంతరంగికముగా ఆహారము మనకు అన్నిటికంటె ముఖ్యమైన సమస్యగనుక అధికాహారోత్పత్తికొరకు నాగార్జునాసాగర్ ప్రాజెక్టును వెంటనే, నాలుగవ ప్రణాళికా కాలములోనే పూర్తిచేయవలెనని, యిందుకొరకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి ఆలోచనలు జరుపవలెనని ప్రధాన మంత్రి అన్నారు. శ్రీ శాస్త్రి చెప్పినట్లు యీ ప్రాజెక్టు నిర్మాణములో యిప్పటికే ఆలస్యము జరిగినది; కనీసము యిప్పటికైనను కేంద్ర ప్రభుత్వము నుండి అవసరమయిన సహాయము దొరికి నాగార్జునాసాగర్ ప్రాజెక్టు సత్వరముగా పూర్తి కాగలదని మా విశ్వాసము. మనకు సంతోషకరమయిన మరొక వార్త అయిదవ ఉక్కు కర్మాగారానికి సంబంధించినట్టిది; అయిదవ ఉక్కు కర్మాగారము విశాఖపట్టణములోనే స్థాపితము కాగలదను భావాన్ని ప్రధాన మంత్రి తమ ప్రసంగములో వెల్లడించినారు; కొద్దిరోజుల కాలములోనే యిందుకు సంబంధించిన అధికార నిర్ణయము జరిగి ప్రధాన మంత్రి వ్యక్తీకరించిన భావము ప్రకారము విశాఖ పట్టణములో అయిదవ ఉక్కు కర్మాగార నిర్మాణము ప్రారంభము కాగలదని ఆశించుచున్నాము.

---

## నావికా శక్తిగా పెంపొందుటకు రష్యా తహతహ

### ప్రపంచ నావికా శక్తిలో అగ్రగామి అమెరికా: బ్లాక్‌మన్ ప్రచురించిన డైరెక్టరీలో వివరణ

లండన్, డిసెం 18

ప్రపంచంలోకెల్ల బలవత్తరమయిన యుద్ధనౌకాబలాన్ని సంపాదించాలన్న రష్యా ఆకాంక్ష నేడు వెల్లడయింది. ఇప్పటికి ఈబలంలో అమెరికాదే పైచేయి అనేది నిస్సందేహం.

ప్రపంచ నౌకాదళ డైరెక్టరీఒకటి నేడివెట విడుదలచేయబడింది. దానిలో పర్యవసానార్థం రష్యా తొలి సారిగా తన యుద్ధ నౌకాబల వివరాలను నౌకల ఫోటోలనూ కూడా ఇచ్చింది.

తిర నౌకాదళబలాన్ని అణు రాకెట్లతో అతిదూరం పయనించగల జలాంతర్గామి దళపు వివరాల్ని వివరించింది. సరుకులు కొనిపోయే నౌకలనుకూడా త్వరితగతిని రష్యా అభివృద్ధిచేస్తున్నది.

విమాన వాహక నౌకల అభివృద్ధిలో అమెరికాదే పైచేయి. కానిరష్యా ఈరంగంలో అభివృద్ధిపై తన దృష్టిని కేంద్రీకరించలేదు.

నావికా యుద్ధానికి వినియోగపడే సకలసంపత్తి రష్యాకంటె అమెరికాకే అత్యధికంగా ఉన్నది.

సాగరరంగంలో పోలీసు డ్యూటీ చేసే బాధ్యత అమెరికాపై బడిందని డైరెక్టరీ సంపాదకులు రేమండ్ బ్లాక్‌మన్ వ్రాశారు.

460 పేజీలున్న డైరెక్టరీలోసంపాదకులు 96 దేశాలకు చెందిన 12500 నౌకల వివరాలు పొందుపరిచారు.

బిటన్ ఇంకా అధికంగా విమాన వాహక నౌకలను, ఫ్రిగేట్లను, అణుశక్తి చోదిత జలాంతర్గాములను సంపాదించాలని, లేకపోతే సముద్రరంగంలో తనకెదురవుతున్న ప్రాబల్యాన్ని కూడా అది భవిష్యత్‌లో కోల్పోయే ప్రమాదమున్నదని బ్లాక్‌మన్ వారాశారు

అమెరికా సహాయంతో పశ్చిమజర్మనీ నావికాశక్తిగా అభివృద్ధి అవుతున్నది

ఇటలీ అసక్తికరములయిన నమూనాలలో ఓడలనునిర్మిస్తున్నది. జపాను త్వరితగతిని అభివృద్ధి అవుతూ నావికాబలంలో దూరప్రాచ్యంలో బ్రిటన్‌గా అభివృద్ధి అవుతోందని డైరెక్టరీలో వివరించబడింది.

---

## 5వ ఆంధ్ర ప్రదేశ్ స్కౌట్ ర్యాలీ

కొత్తగూడెం, డిసెం 18

జనవరి 6వ తేదీనుండి 11 వరకు జరిగే 5వ ఆంధ్ర ప్రదేశ్ స్కౌట్ ర్యాలీలో రాష్ట్రపు అన్ని ప్రాంతాల నుండి 1200 స్కౌట్లు గైడ్ పార్టీలు వారు ఈర్యాలీకిరాష్ట్రగవర్నరువట్టం తానుపిళ్ళై అధ్యక్షతవహిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 10వ తేదీన శ్రీ యన్. టి- రామారావు,సినీకళాకారుల బృందానికి విందునిచ్చారు.

## రొడీషియాసమస్యచర్చకు భద్రతా సమితి సమావేశం

### కెన్యా అధ్యక్షులు కెన్యాట్టా అభ్యర్థనపై సమావేశపు ఏర్పాటు

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 18

నేడు, బిటిష్ కాలమానం ప్రకారం 21:00 గంటలకు భద్రతాసమితి సమావేశమై రొడీషియా సమస్యను చర్చించుతుంది. కెన్యా అభ్యర్థనపై ఈ సమావేశం ఏర్పాటుచేయబడింది.

నవంబరు 11 వ తేదీన ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించుకొన్న రొడీషియా శ్వేతజాతీయుల ప్రభుత్వాన్ని వెలివేస్తూ తీర్మానించాలని కెన్యాఅధ్యక్షులు కెన్యాట్టా భద్రతా సమితిని కోరారు.

అన్ని దేశాలు రొడీషియాతోఆర్థిక సంబంధాలు తెంచుకోవాలని లోగడ భద్రతా సమితి విజ్ఞప్తి చేసింది.

రొడీషియాలో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా పరిణమించినదని, ప్రపంచవ్యాప్తంగా జాతివైరుధ్యాలు చెలరేగే ప్రమాదం వున్నదని, భద్రతా సమితికి ఇచ్చిన కేబుల్‌లో కెన్యాట్టా వివరించారు. స్మిత్ ప్రభుత్వాన్ని వెలివేస్తూ, దానిని అన్ని దేశాలు విధిగాపాటించేట్లు ఆదేశించాలనికూడా వీరు భద్రతా సమితిని కోరారు.

### స్మిత్ ప్రకటన

బిటన్ విధించిన ఆర్థిక దిగ్బంధనాన్ని తట్టుకుని మనగలిగామని రొడీషియా తిరుగుబాటు ప్రభుత్వ ప్రధాని స్మిత్ ప్రకటించారు. ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ, సంప్రదింపులకు తాము కవాటాలు తెరచే ఉంచామని, బిటిష్ ప్రధాని ఏదైనా చెబితే దానినిఆలోచించాలనే అనుకుంటున్నామని అన్నారు.

ఆఫ్రికా సమైక్యతాసంస్థ సూచించినట్లు బిటన్‌తో దౌత్య సంబంధాల తెగతెంపులు చేసుకొనుటకు తాము సిద్ధంగా వున్నట్లు టాంజానియా అధ్యక్షులు నయరేరే చెప్పారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్య సంస్థలోని తోటి సభ్యదేశాలకు తెలియచేయుమనిఆసంస్థ కార్యదర్శికి నయరేరే వారాశారు

తామన్వెల్తు నుండి వైదొలగాలన్న ఆశయంతో లాగోస్ సమావేశము జరిగితే దానికి తమ ప్రతినిధి తప్పక హాజరౌతారని కూడా టాంజానియా అధ్యక్షులు చెప్పారు.

జాంబియాఅధ్యక్షునితో సంప్రదించి వచ్చిన తరువాత టాంజానియా అధ్యక్షులు ఈవిషయాన్ని చెప్పారు.

---

## ఆంధ్ర ప్రదేశ్ కోస్తాజిల్లాలలో భారీ వర్షాలకు అవకాశం

మద్రాసు, డిసెంబరు 18

నెల్లూరుకు 800 కిలోమీటర్ల దూరాన బంగాళాఖాతం మధ్యలో నేటి ఉదయం 8-30 గంటలకు తీవ్రమైన తుఫాను గాలి ఏర్పడినదని వాతావరణ పరిశీలకశాలవారు తెల్పుకున్నారు. ఈ తుఫాను పశ్చిమదిశగా పయనించవచ్చు. ఆంధ్ర ప్రదేశ్ కోస్తాజిల్లాలలో పెక్కుప్రాంతాలందు మరియుమద్రాస్ రాష్ట్రంలోని దెంగల్‌పట్టు దక్షిణ ఆర్కాటు జిల్లాలలో భారీవర్షాలు పడే సూచనలున్నాయి. రానున్న ఒకటి రెండు రోజులలోగా ఈ ప్రాంతాలలో తీవ్రమైన గాడ్పులు రావచ్చును.

---

## భువనగిరి టౌన్ పోలీసులచే సైకిల్ దొంగ పట్టివేత

(స్వ-వి) భువనగిరి, డిసెం 12

బొల్లేపల్లి గ్రామానికి చెందిన పిన్నేటి నరసింహం అనేవ్యక్తి ఆలేరు ఘటకేసర్ గ్రామాల నుండి రెండు సైకిళ్ళను తస్కరించి భువనగిరిలోవిక్రయించుచున్న సమయంలో భువనగిరి టౌను పోలీసువారు సదరు వ్యక్తిని అనుమానించి పట్టుకొని విచారించగా ఆ రెండు సైకిళ్ళు దొంగిలించినవైనట్టు తేలినది. ఆతనిని కస్టడీలోకి తీసుకొని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జెమినీ - 6 అంతరిక్ష నౌక పునః ప్రయోగ యత్నం

### బుధవారం సాయంత్రం జరుగుతుందని ప్రకటన

కేప్‌కెనెడీ, డిసెం 18

వచ్చే బుధవారం భారతకాలమానం ప్రకారం 19-07 గంటలకు అంతరిక్షములో ఇప్పుడున్న జెమిని 7 తోకలుపుటకు మరొక అంతరిక్ష నౌకను (జెమిని-6) అమెరికావారు ప్రయోగిస్తారు.

నిన్న జరిగిన ఈ రెండవ అంతరిక్ష నౌకాప్రయోగం యంత్ర వైఫల్యము వలన ఆపివేయబడింది. నౌకను ఆకాశములోనికి కొనిపోయే రాకెట్ జ్వాలలు నౌకచుట్టు ప్రకమ్మటం వలన నౌక నుండి నావికులుఇద్దరూ వెలికిదూకారు ఈ విధంగా వారు ప్రాణాలతో బైటపడగలిగారు. నావికులసమయస్ఫూర్తిని అమెరికాఅధ్యక్షులూ, జెమినీప్రాజక్టు డైరెక్టరు అభినందించారు.

---

## ఆత్యవసర పరిస్థితులలో మహిళల సాంఘిక సేవ

### అవసరాన్ని వివరిస్తూ రాష్ట్ర గవర్నర్ ప్రసంగం

విశాఖపట్టణం,డిసెం 18

ఆత్యవసర పరిస్థితులలో సాంఘిక సేవ సాధ్యంకాదన్న భావం పొరపాటనీ, మహిళలు సాంఘిక సేవను ఓరిమితో చేయవలసిన సమయ మిదేనని, ఆంధ్రప్రదేశ్ గవర్నరుశ్రీపట్టంతానుపిళ్ళై ఇచ్చట జరిగిన మహిళా సమాజాల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

విజాతిపై వృత్తిని నివారించుటకు రెడ్ క్రాసు సంస్థ పూనుకున్నది. ఈ సంస్థ ఆంధ్రరాష్ట్రానికు గవర్నరు అధ్యక్షులు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యాన పదకొండు లక్షల రూపాయల నిధికి జరుపబడుతున్న రాఫిల్ టికెట్లను విరివిగా మానమని అధ్యక్ష స్థానం నుండి శ్రీపట్టంతానుపిళ్ళై విజ్ఞప్తి చేశారు.

### జిల్లా పరిషత్ ఉద్యోగుల నివాస వసతులు

జిల్లా పరిషత్తు ఉద్యోగుల కొరకు కట్టించిన భవనాలకు రాష్ట్ర గవర్నరు శ్రీపట్టంతానుపిళ్ళై ప్రారంభోత్సవం జరిపారు.

గవర్నరును ఆహ్వానిస్తూ ప్రసంగించిన పరిషత్ అధ్యక్షులు శ్రీ సాగి సూర్య నారాయణ, కరువువాతబడిన విశాఖ జిల్లా ప్రజలకు శీఘ్ర రెమిషన్ అప్పులు ఇప్పించి, మైనరు ఇరిగేషన్ పథకాలు అమలు జరిపించి నిరుద్యోగులకు ఉపాధికల్పించి సాయం చేయుమని విజ్ఞప్తిచేశారు.

ఆడెకు ఇల్లుదొరకని విశాఖపట్టణం వంటి నగరంలో ఉద్యోగులకు ఓవాస వసతులు ఏర్పరిచిన జిల్లా పరిషత్‌ను గవర్నరు అభినందించారు. పరిషత్ అధ్యక్షునికి విజ్ఞాపనను దానికి సంబంధించిన మంత్రికి వివరిస్తామని చెప్పారు

---

## రక్షణ నిధికి బంగారు గొలుసు విరాళం

నాగార్జునసాగర్, డిసెం 18

నాగార్జునసాగర్ డామ్ ప్రాంతములో ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి పైకప్పులేని జీపులో తిరుగుచుండగా ఒక స్త్రీ బంగారు గొలుసును చూపిజీపునుఆపజల్పి ప్రధానికవళకటాన్ని అపించి ఆ గొలుసును బంగారు బాక్సులో పెట్టదలచారా అని అడిగారు. ఆమె తాను ఒక హోటల్‌ను నడుపుతున్నానని ఆ గొలుసును జాతీయ రక్షణ నిధికి ఇస్తున్నానని తెలిపింది.

## శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక ధ్రువీకరణ

### హైకోర్టులో ప్రత్యర్థి తరపు ఓటరు దరఖాస్తు ఖర్చులతోసహా కొట్టివేత

హైదరాబాద్, డిసెంబర్ 18

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఎన్నికను ఖాయపరుస్తూ ఎన్నికల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై పెట్టుకున్న అపీలును ఈనేళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి త్రోసి పుచ్చింది.

డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ మనోహర్‌ప్రసాద్, శ్రీ ఎన్. కుమరయ్య నేడు తీర్పునిస్తూ గత జనరల్ ఎన్నికలలో ఫిరంగి పురం నియోజకవర్గమునుండి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికను ధ్రువపరిచారు. ఈకేసుకుగాను అయిన ఖర్చులు చెల్లించుకోవాల్సిందిగా కూడా పిటిషనరును న్యాయమూర్తులాదేశించారు.

ఈ ఎన్నికలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నిరకాల లంచగొండితనము, అవినీతి వ్యవహారాలు నడిపినట్లు ప్రత్యర్థి శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి వర్గానికి చెందిన ఒక ఓటరు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికను ఛాలెంజి చేస్తూ దరఖాస్తు పెట్టారు. ఆ ఎన్నికలవాటికి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రార్థిక మంత్రిగా ఉన్నారు. తన పరపతిని, అధికారాన్ని వినియోగించి ఆయన ఎన్నికలలో విజయము కాంచినట్లు కూడా ఆరోపించబడింది. కొందరికి ఇళ్ళ స్థలాలిప్పిస్తానని మరి కొందరికి గృహ నిర్మాణానికి ఋణాలిప్పిస్తానని రకరకాల లంచగొండితనము వ్యాప్తిచేసి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఓట్లు కొన్నారని ప్రత్యర్థి తరపు ఓటరు తన దరఖాస్తులో తెలిపారు. ఈ అవినీతి నేరారోపణలను దరఖాస్తుదారు ఋజువు పరచలేక పోయినట్లు న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు సరిగా లేవన్నారు.

నాదెండ్ల పంచాయతీ సమితి నిధుల్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని వినియోగించినట్లు పరిస్థితులకు సంబంధించిన ఋజువులేమీలేవన్యాయమూర్తులు భావించారు. నేరుగా లభించిన సాక్ష్యాలు బలహీనముగా,రకరకాలుగా, విశ్వాస స్ఫోరకంగా లేవని వారు తెలియజేశారు.

దరఖాస్తుదారు ఆరోపణల్నిగురించి తాము తీవ్రంగా లోతుగా దర్యాప్తు చేసినట్లు కూడా న్యాయమూర్తులు తీర్పులో తెలిపారు.

---

## బిటన్‌నుంచి ఇండియాకు దిగుమతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

1964 లో బిటన్‌నుంచి ఇండియాకు రూ. 163.6 కోట్లు చేసే సరకులు దిగుమతిఅయినా, 1965 జనవరి నుంచి సెప్టెంబరు వరకూ రూ. 119.8 కోట్లు చేసే సరకులు దిగుమతి అయినవి.

1964లో ఇండియానుండి బిటన్‌కు రూ 187.8 కోట్లు చేసే సరకులు ఎగుమతిఅయినా 1965 జనవరి నుంచి సెప్టెంబరువరకూ 122 కోట్లుచేసే సరకులుఎగుమతిఅయినవి వీటిలో తేయాకు రూ. 44.4 కోట్లు; తోళ్లు, తోలుతో తయారైన వస్తువులు రూ 8.8కోట్లు; నూలూ, వస్త్రాలూ రూ. 21.7కోట్లు నూనె పిట్టు రూ. 18.0 కోట్లు.

---

## పశ్చిమ జర్మనీ యుద్ధసామగ్రి వ్యాపారి రావల్పిండి ప్రయాణం

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 18

పశ్చిమ జర్మనీ మిగులు యుద్ధ సామగ్రి వ్యాపారి హాన్స్ సీడెన్స్ షుర్ సింగపూరుమీదుగా నేడు రావల్పిండికి వెళ్ళాడు. ఈతను మళ్ళీ విమానాల పరిశీలన నిపుణులు నలుగురితో జనవరి 10వ తేదీన హాంకాంగుమీదుగా చైనాకు వెళ్లుతానని చెప్పాడు.

## రాజమహేంద్రవరం, నాగార్జునసాగర్లలో రక్షణ నిధి

రాజమహేంద్రవరం, డిసెం 18

ప్రధాని శాస్త్రికి నిన్న ఇచ్చట జరిగిన బహిరంగ సభలో జాతీయ రక్షణ నిధికి 5 లక్షల రూపాయలు 1,60,000 గ్రాముల బంగారము ప్రజలు అందజేశారు.

శ్రీ శాస్త్రి తానింతవరకు జాతీయ నిధికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండే ఎక్కువ విరాళాలందుకొన్నానని ఈ రాష్ట్ర ప్రజలను ఆయన అభినందించారు.

ప్రధాని రాజమహేంద్రవరములోని కాగితపు మిల్లునుసందర్శించగా అచ్చట పనివాళ్ళు యజమానులు కలిసి జాతీయ నిధికి 11,000 రూపాయలు విరాళమిచ్చారు. మిల్లు డైరెక్టర్లలో ఒకరైన శ్రీమతి బి. డి. సామాని 5555 గ్రాముల బంగారాన్ని జాతీయ రక్షణ నిధికి అందజేసింది.

ప్రధాని ఆయనఅనుచరులు రాజమహేంద్రవరము నుండి నిన్న సాయంకాలము 5 గంటలకు ఒక ఐ. ఎ. ఎఫ్. విమానంలో విశాఖపట్నం వెళ్ళారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ప్రధానికి బంగారు బాక్స పెట్టబడింది దాదాపు 400 గ్రాముల బంగారము రక్షణ నిధికి 1.02808 రూపాయల విరాళము అందజేయబడింది. ప్రాజెక్టు గుత్తేదార్లు, సిబ్బంది, కార్మికులు కలిసి ప్రధానికి 264 గ్రాముల బంగారము విరాళంగా అందజేశారు.

---

## తేనెటీగ విషంతో చికిత్స

న్యూఢిల్లీ, డిసెం 18

క్వీన్సెటిల్ (బల్గేరియా) అనేచోట గ్రామీణ వైద్యశాలలో మొదటిసారిగా, బల్గేరియాలో తయారయిన తేనెటీగ విషం (ఏపిటాక్సిన్)తో చికిత్స చేస్తున్నారు. ముఖ్యముగా దీనిని ఉపవాతముండలపు వ్యాధులనివారణకు వాడుతున్నారు. ఈ మందును 'ఆయన్ ఫొరెసిస్' అన్న పద్ధతిని ఇస్తారు. లేదా రుద్దుతారు. మొత్తం చికిత్స 15-20 రోజులలో ముగిసిపోతుంది.

నరాలకు, కండరాలకు సంబంధించిన వ్యాధులలో బాధపడుతున్న 108 మందికి ఈ మందుతో చికిత్స చేయగా 32 మందికి పూర్తిగా నయమయింది- 64 మందికి బాధ చాలమట్టుకు ఉపశమించింది, 12 మందిలో మాత్రం ఏమీగుణం కన్పించ లేదు.

కీళ్ళవాతంగల 59మందికి మందుతో చికిత్సచేయగా 50 మందికి చాలవరకు నయమయింది, 9 మందికి పూర్తిగా నయమయింది.

ఇతర వ్యాధులు గల వారు 12 మందిపై ఈమందు వాడగా మంచిగుణం కనిపించింది.

---

## భద్రాద్రి వైకుంఠ ఏకాదశీ ఉత్సవం

ఖమ్మం, డిసెం 18

రాలోవు వైకుంఠ ఏకాదశీ ఉత్సవమునకు ఈనెల 28వతేదీనుండి జనవరి 6వ తేదీవరకు భద్రాచలం వెళ్ళే యాత్రికులందరూ కలరా, మశూచికము సోకకుండా ఉండగలందులకై భద్రాచలము దరిలోనున్న ఆరోగ్య కేంద్రములలో ఉచితముగా టీకాలు వేయించుకోవలెనని కోరబడుతున్నది.

## శ్రీ కామరాజ్ అలహాబాద్ ఆగమనం

అలహాబాదు, డిసెం 18

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఈ ఉదయము రైలులో ఢిల్లీ నుండి ఒక రోజు మజాంపై నగరానికి వచ్చారు. ఆయనకు ఘన స్వాగతమివ్వ బడింది.

వర్షం పడుతున్నప్పటికి రైలు స్టేషనుకు పలువురువచ్చి కాంగ్రెసుఅధ్యక్షునికి స్వాగతమిచ్చారు. ఈ వర్షఋతువుకు ఇక్కడ నానపడడం ఇదే తొలిసారి. కామరాజ్-శాస్త్రి జిందాబాద్ కాంగ్రెసుజిందాబాద్ అను నినాదాలు మిన్నంటాయి.

ఊరేగింపుగా శ్రీ కామరాజ్ స్టేషను నుండి ఆనందభవన్‌కు వెళ్ళారు. అక్కడాయన ఒక గదిలో ఉన్న ఆవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల సమర్పించారు.

---

## గౌలిపురాలో మార్కెట్టు నిర్మాణం

హైదరాబాద్, డిసెం 18

పాతిండ ప్రదేశ్ సంఘ కార్యనిర్వాహకవర్గంవారు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ప్రతిపాదించారు. మూడు సంవత్సరాలకు పూర్వమే గౌలిపురాలో ఒకమార్కెటు నిర్మించు నిమిత్తము మునిసిపల్ కార్పొరేషన్‌వారు 80,000 రూపాయలు మంజూరు చేసినప్పటికీ దీని విషయమై ఇంతవరకు ఏలాటి చర్య తీసికొనబడలేదు.

ఈ ప్రదేశంలో జనబాహుళ్యము ఎక్కువ. ఉదయం సాయంకాలము కూరగాయల అంగళ్ళను ఈ ప్రదేశంలోని రోడ్లకిరువైపుల పెట్టడంవల్ల ఈ రోడ్లు బోత్తిగా ఇరుకై అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, ఇదికాక ఈ అంగళ్ళవల్ల జనుల రద్దీవల్ల ఈప్రదేశం చాల మురికిప్రదేశముగా తయారౌతున్నదని, ప్రజలు ఎన్ని విన్నవములు చేసినప్పటికీ మునిసిపల్ సభ్యులు దీని విషయమై ఏలాటి చర్య తీసికోవడంలేదని, కార్పొరేషను వారు మూడేండ్ల క్రితమే 80,000 రూపాయలు మంజూరుచేసినప్పటికీ ఈ ప్రదేశంలో మార్కెట్టు ఎందులకు నిర్మింపబడడంలేదని కార్యనిర్వాహక సంఘంవారు తీర్మానాన్ని ప్రతిపాదించారు ఈవిషయమై మునిసిపల్ కమిషనర్‌కు నివేదించి ఈ ప్రదేశంలో త్వరలో మార్కెట్టు ఏర్పడుటకు కృషి జరగాలని కూడా ఈతీర్మానంలో పేర్కొనబడింది.

---

## విశాఖ నుండి ప్రధాని శ్రీశాస్త్రి 

సెంట్రల్ రైల్వే
సికింద్రాబాద్ డివిజన్‌లో
## వేలం అమ్మకం

భారతాధ్యక్షుని తరఫున డివిజనల్ ఇంజనీర్ ఉత్తర్వుప్రకారం 1-1-66 నుండి 31-12-66వరకు రోల్ ఆఫ్ కంట్రాక్టు నిర్వహణను బహిరంగ వేలంద్వారా అమ్మబడును.

(1) సికింద్రాబాద్ వార్తు డివిజన్ రోల్ ఆఫ్‌ను జాల్నా అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో 7-1-66 శుక్రవారం ఉ॥ 10-0 గం॥ మరియు పూర్ణా అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో 8-1-66 శనివారం ఉ॥ 10-0 గం॥ సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే, రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో 10-1-1966 సోమవారం ఉ॥ 10-0 గంటలకు వేలంలు జరుపబడును.

2. వెస్టరన్ డివిజన్ రోల్ ఆఫ్‌ను సికింద్రాబాద్, రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో 11-1-1966 మంగళవారం ఉ॥ 10-0 గం॥

3. ఈస్టరన్ డివిజన్‌రోల్ ఆఫ్ సికింద్రాబాద్ రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో 12-1-1966 బుధవారం ఉ॥ 10-0 గం॥ జరుపబడును.

వివరజాబితాకై న్యాటలాగ్‌కు సంప్రదించండి:

మెసర్స్:
జె. మూసా అండ్ సన్స్
సెంట్రల్ రైల్వే ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్-2 ఆం.ప్ర.
గ్రామ్స్ "ఆక్షనీర్స్" ఫోన్: 44111



నేటి రాత్రి
శివశక్తి మూవీస్:
## పక్కలో బల్లెం
(తెలుగు)
రాహత్ మహల్
ముషీరాబాద్
ఆటలు: 6-00, 9-80
సత్య టాకీస్
బోలారం
ఆటలు: 2-30, 6-00, 9-30
-తన్టిడియా రిలీజ్



6వ సంయుక్త వారం
మీరు దేశాభిమానులు దేవీముఖర్జీని చూడండి
ఫిల్మాలయ సమర్పించు రోనోఫిల్మ్స్
## తూహి మేరి జిందగి
తా॥ నివేదిత, సల్ మి. దర్శన్, లతానిష్ట, అమర్, జాగీర్దార్.
నిర్మాత:
ఎస్. ముఖర్జి
రచన, సంగీతం: దర్శకత్వం:
రానోముఖర్జి
అశోక్- హైదరాబాద్
శ్రీ సాయి టాకీస్
బోలారం
ఆటలు: 2-45, 6-00, 9-30
-మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్



10వ సంయుక్త వారం
అంజలీదేవి సమర్పించు దన్నీ బ్రదర్స్ వారి:
## * సతీ సక్కుబాయి *
తా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గీతాంజలి.
సాగర్-హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 —వాణి రిలీజ్



14వ సంయుక్త వారం
ప్రసాద్ ప్రొడక్షన్స్:
## * ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)
దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహాదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్
కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ
తా॥ నూతన నటులు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, వాసంతి, చలం, చదలవాడ, అల్లు రామలింగయ్య.
అమర్ టాకీస్-చిక్కడపల్లి
2 ఆటలు: 6-00, 9-30
మరియు వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మం మెట్ — శ్రీరామ టాకీస్ కొత్తగూడెం
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్





హైదరాబాద్
బుధవారం డిసెంబర్ 15
(405.4 మీ 740 కిలో సై)

ఉ॥ 6-30 వార్తాప్రకటన వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం, 7-30 గాత్ర సంగీతం, 7-45 వైణ సత్యనారాయణ: నిశాన్, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 నేతి శ్రీరామశర్మ, 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ).

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ శోభలకు, 2-10 ఉ-వా, 2-20 వైణ సత్యనారాయణ: నిశాన్, 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్షధరలు, 7-30 సంగీత సమ్మేళన్, 8-55 టాఫిక్‌ఫర్‌టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సంగీత సమ్మేళన్, 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
42.02 మీ (7140 కిలో సై)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 వీణ: నిలయవిద్యార్థులు, 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వీణ: నిలయవిద్యార్థులు.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాదు ఎ వలె, 11-00 హైదరాబాదు ఎ వలె, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-సి
245.9 మీ (1220 కిలో సై)
వివిధ భారతి

విజయవాడ
385.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రాణి, 7-30 సంగీత శిక్షణ,

26వ సంయుక్త వారం






ఆటలు: 2-00, 6-00, 9-45.
ముపిస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్.


కళా పరిషదుత్సవాలు:

# పట్టాలు తప్పినబండి, ఉలిపికట్టె ఉత్తమ ప్రదర్శనలు

## శ్రీమోదుకూరి జాన్సన్‌కు, శ్రీఎన్.ఆర్, నందికి ఉత్తమ రచనా బహుమతులు

(మా విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 18

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో ఈసారి శ్రీరావి కొండలరావు రచించిన "పట్టాలు తప్పిన బండి" ఉత్తమ నాటక ప్రదర్శన బహుమతి పొందింది. ఉత్తమ నాటక రచనకు "నటనాలయము" రచయిత శ్రీ మోదుకూరి జాన్సన్ బహుమతి పొందారు. ఈ నాటకాలను మద్రాసు ఆంధ్ర అర్ట్సువారు, విజయవాడ గురజాడ కళామందిర్‌వారు ప్రదర్శించారు. ఉత్తమ నటుడుగా అనపర్తిలోని ఇండిపెండెంట్ రిక్రియేషన్ క్లబ్ వారు ప్రదర్శించిన శ్రీ కొడాలి గోపాలరావు రచన "శ్రీమంతులు"లో నటించిన శ్రీపతి పాత్రధారి; ఉత్తమ నటిగా "పట్టాలు తప్పిన బండి"లో నటించిన హేమ పాత్ర ధారిణి శ్రీమతి రాధా కుమారి నిర్ణయింప బడ్డారు. రెండవ ఉత్తమ నాటకముగా "శ్రీమంతులు" నాటకము నిర్ణయమైంది.

ఉత్తమ నటిగా బహుమతి నందుకొన్న శ్రీమతి రాధా కుమారి మిగిలిన బహుమతులను అందజేశారు.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు 24వ వార్షికోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి నేటి తెల్లవారు జామున రాత్రి గంటల వరకూ జరిగాయి. రాత్రిగు గంటలకు జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ఆహ్వాన సంఘాధ్యక్షులు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. పరిషదధ్యక్షులు రాష్ట్ర సాంస్కృతిక శాఖమంత్రి శ్రీ ఎం.ఆర్, అప్పారావు పరిషత్తు కృషిని సమీక్షించారు.

ఈముగింపుత్సవములో ధన్యవాదాల కరణ ప్రదర్శనము శాలువా పొందిన శ్రీ నేతెళ్ళ వేణు మాధవ్‌కు పరిషత్తు ఆహ్వాన సంఘము రూ. 116లు ఇచ్చి సత్కరించింది

ఈయేడు జరిగిన దశరథ ఏకపాత్రాభినయము పోటీలో శ్రీ ఎం. ఎల్. నారాయణ - ఒంగోలు ప్రథములుగాను, శ్రీవారణాసి శ్రీహరిరావు- అనకాపల్లి ద్వితీయులుగాను నిర్ణయింపబడ్డారు.

పరిషదుత్సవాలకుగాను లభించిన ఆదాయమునుండి రూ. 2 వేలు రక్షణ నిధికి సమర్పించబడ్డాయి.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు పోటీల ఇతర బహుమతి నిర్ణయాలు ఇవి:

నాటికలు: ఉత్తమ ప్రదర్శన విజయవాడ వెంకటరమణ ఆర్ట్సు అసోసియేషన్‌వారు ప్రదర్శించిన శ్రీ ఎ. శ్రీనివాసరావు రచన "ఉలిపికట్టె." రెండవ ఉత్తమ ప్రదర్శన హైదరాబాదు నటరాజ కళానిలయమువారు ప్రదర్శించిన శ్రీ ఆదివిష్ణు రచన "మంచు తెరలు" ఉత్తమ నటుడు "ఉలిపికట్టె"లో నటించిన శ్రీ ఎ.ఎస్. రెడ్డి; ఉత్తమనటి ఒంగోలు నవ్య కళా సమితి ప్రదర్శించిన శ్రీ కప్పగంతుల మల్లికార్జునరావు రచన "జ్వాల"లో నటించిన శ్రీమతి పుష్పలత; ఉత్తమ హాస్యనటుడుగా "పట్టాలు తప్పిన బండి"లోని లక్ష్మీపతి పాత్రధారి! ఉత్తమ రంగాలంకరణ విజయవాడ ఆనూరాధ నాట్యమండలివారి "శాక్య సింహ" నాటిక; భీమవరం రైల్వే కల్చరల్ అసోసియేషన్ వారు "శాంతిజీవి" నాటిక. ప్రత్యేక బహుమతులు: శ్రీమంతులులో గంగి పాత్రధారిణి, నటనాలయములో చిట్టిబాబు పాత్రధారి మాస్టర్ సంజీవి, వర్తమానాలలో రాధ పాత్రధారిణి, నిజములో సాక్షి భామరావు పాత్రధారి శ్రీ జి. వి. సుబ్బారావు, నటనాలయములో ఇతి పాత్రధారి శ్రీ వై. శంకరరావు, నిర్మలలో రేణుక పాత్రధారిణి శ్రీమతి అనూరాధ, మానవుడు మరణించడములో కుమారి పి. సావిత్రి, మనిషి చావకూడదులో శ్రీమతి ఎం. పార్వతి జ్వాలలో శ్రీ ఎం. కృష్ణమోహన్, కళాజీవిలో శ్రీ పెళ్ళెంసూరి. ఉత్తమ నాటికా రచనగా శ్రీ ఎన్. ఆర్. నంది రచించిన "మనిషి చావకూడదు" నిర్ణయింపబడింది.

ఈసారి పరిషత్తు పోటీలకై 76 నాటకాలు, 76 నాటికలు రాగా అందు డి 9 నాటకాలు, 9 నాటికలు ఎన్నుకొని ఈ ఉత్సవాలలో ప్రదర్శించారు బహుమతులు పొందినవారే కాక శ్రీ చిల్లర భావనారాయణరావు రచించిన, 'పదవులు-పెదవులు' నాటకములో శ్రీమతి పాత్రి, శ్రీమతి వీరమాచనేని సరోజిని రచించిన "గొప్పవారి గోత్రాలు" నాటకములో శ్రీ వి. హెచ్. కృష్ణమూర్తి ప్రశంసనీయముగా నటించారు.

దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అయినా ఏకపాత్రాభినయము పోటీకి సైనికుని స్వగతము వంటిది ఏదైనా నిర్ధారించి ఉంటే మరింత ఔచిత్యము ఉండేది. నాటక నాటికలలో ముఖ్యముగా ఇతి వృత్తము చాలవరకు వ్యక్తిగతాన్ని పాత్రసత్యముగా రూపించే సాంఘిక సన్నివేశ సంఘర్షణలు, క్రయం నేపథ్యాలతో సాగాయి. ఇందరు నాటక రచయితలలో ఎవరినీ దేశరక్షణోద్యమం ఎందుకు కలంపట్టించలేదో తెలియదు.

## పరిషత్తు క్లుప్త చరిత్ర

ఆంధ్రనాటకకళాపరిషత్తు 1929లో దేశోద్ధారక శాలివాహన నాగేశ్వరరావు పంతులు, కళాప్రపూర్ణ వేదం వేంకటరాయశాస్త్రి, మహామహోపాధ్యాయ అచంట వేంకటసాంఖ్యాయన శర్మ, నాటక కళోద్ధారక వసారసి గోవిందరావు, నాటక కళాప్రపూర్ణ బళ్ళారి రాఘవ, కొత్తపల్లి లక్ష్మయ్య గారల సమష్టి కృషివల్ల స్థాపితమై రిజిస్టరు అయినది నాటక కళలో అభినివేశంగల విశిష్ట వ్యక్తులనూ, నాటక సమాజాలనూ ఒక కేంద్రసంస్థగా సమకూర్చి, ఆ సంస్థను ఆదర్శప్రాయమైన నిబంధనల ననుసరించి నడిపిస్తే బాగుంటుందని ఆ రోజులలో కళాభిమాను లెందరో కలలు కంటూఉండేవారు ఆనాడు ఎన్నో కష్టనిష్ఠురాలనోర్చి, నాటక కళాభివృద్ధికై పాటుపడే సంస్థలు కొన్ని లేకపోలేదు. అంతవరకూ ఔత్సాహిక కళలలోఉండిన రంగస్థల నాటక కళ వృత్తివరుల చేతుల్లోకి వచ్చింది. ప్రజాపోత్సాహం చాలినంతగా లేకపోవడంచేత వృత్తివరులైన నటుల చేతిలో రంగస్థలం కీలుబొమ్మలో పడక తప్పలేదు. ఆదశ నుంచి రంగస్థలాన్ని ఉద్ధరించడానికీ, ఔత్సాహిక నటులను ప్రోత్సహించడానికి, ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉదయించింది. కళాకారులకి సదవకాశాలు కల్పించడమూ, రచయితల నాటకాలను స్వల్ప వ్యయముతో ప్రదర్శించడమూ, ప్రజాసామాన్యములో నాటక కళయందు కుతూహలం ప్రశ్రద్ధాకలిగించడమూ కూడా యీ పరిషత్తు ప్రధానాశయాలే.

ప్రారంభించినప్పటినుంచి నేటి వరకూ 88 వళ్ళకుపైగా ఈ పరిషత్తు నాటకకళకు సేవ చేస్తూంది. ఈ పరిషత్తు రాజపోషకులు: పిఠాపురం మహారాజావారు, వేంకటగిరి రాజావారు, ఉయ్యూరు రాజావారు, చల్లపల్లి రాజావారు, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు (పార్లమెంటుసభ్యులు), శ్రీ

7-45 కోశాధ్యక్షవతి: వీణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వలె.

మ॥ 11-45 పైస్కూళ్ళకు, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం 6-00 అం-వా, 6-05 హైదరాబాద్ వలె, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-30 రేడియో సంగీత సమ్మేళన్, 8-55 టాఫిక్‌ఫర్‌టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతము, 9-30 రేడియో సంగీత సమ్మేళన్, 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

---


కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు, హైద్రాబాదు
ఫోన్ నెం. 62262


హైదరాబాదు, డిసెంబరు 18

| | | |
|---|---|---|
| పసుపు | 100-00 | 135-00 |
| కందులు పె॥ | 82-00 | 86-00 |
| కందులు చి॥ | 70-00 | 77-00 |
| పెసర్లు | 88-00 | 92-00 |
| మినుములు | 80-00 | 82-00 |
| శనగలు | 150-00 | 155-00 |
| ఉలవలు | 62-00 | 65-00 |
| బెల్లం | 48-00 | 56-00 |
| చింతపండు | 150-00 | 260-00 |
| మిర్చి | 250-00 | 330 00 |
| ఉల్లిగడ్డ | 20-00 | 32-00 |
| తెల్దలు | 60-00 | 62-00 |
| బన్సీగోధుమలు | 130-00 | 140-00 |
| ఎర్రగోధుమలు | 105-00 | 110-00 |
| మక్కగోధుమలు | 115-00 | 120-00 |
| కుసుమలు | 103-00 | 106-00 |
| నువ్వులు | 165-00 | 205-00 |
| ఆముదాలు | 100-00 | 105-00 |
| పత్తిగింజలు | 68-00 | 70-00 |
| పెద్దకందిపప్పు | 121-00 | 125-00 |
| చిన్నకందిపప్పు | 110-00 | 115-00 |
| మినుపపప్పు | 95-00 | 103-00 |
| పెసరపప్పు | 114-00 | 118-00 |
| శిరిశనగపప్పు | 100-00 | 103-00 |
| ధనియాలు | 170-00 | 220-00 |
| ఇలాయిచి | 105-00 | 115-00 |
| పల్కునూనె | 33-50 | 33-75 |

## పొట్టి శ్రీరాములు వర్ధంతి

15వ తేదీ ఉదయం 8 నిమిషాల మౌనాంజలి

హైదరాబాదు, డిసెంబరు 18

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకనిధి కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణ ఒక ప్రకటనచేస్తూ ఆంధ్ర రాష్ట్రావతరణకై ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవ నిన తరుణమిదిఅన్నారు.

5వ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో స్థాపించవలసిన న్యాయమైన మన రాష్ట్ర హక్కును కేంద్రం నిరాదరణ చేస్తున్నదనీ, మన దేశపు పారిశ్రామిక పటంలో మన రాష్ట్రమునకు ఇంత వరకు స్థానము లేదనీ ఆయన అన్నారు.

పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థము డిసెంబరు 15వ తేదీన ఉదయం 11గంటలకు రెండు నిమిషముల పాటు అందరూ మౌనము పాటించాల్సిందిగా ఆయన అభ్యర్థించారు.

---

రంగయ్య ప్రారావుగారు (ప్రస్తుత అధ్యక్షులు.)

ఇదివరకు పరిషత్తు సమావేశాలు జరిగిన నగరాలూ, పట్టణాలూ, మదరాసు, నెల్లూరు, విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, కాకినాడ, హైదరాబాద్, కొన్నిపట్టణాలు పరిషత్తును రెండేసిసార్లుకూడా ఆహ్వానించాయి.

నూటపదహార్లు (116 రూ.) విరాళము ఇచ్చినవారు వెంటనేపరిషత్తులో యావజ్జీవసభ్యులవుతారు. ఆతరువాత మరేమీ ఇయ్యనక్కర లేకుండానే పరిపూర్ణ సభ్యులహక్కులన్నీ వారికి దఖలు పడగలవు. ఆంధ్రప్రదేశం అంతటా పరిషత్తుకు 850 మంది యావజ్జీవ సభ్యులూ, 300 అనుబంధ సంస్థలూ పనిచేస్తున్నాయి.

ఇంతవరకు అటువంటి సన్మానాలు పొందిన కళామయులు:

నటరాజశేఖర శ్రీ డి. వి. సుబ్బారావు, మహానట శ్రీ మాధవపెద్ది వెంకటామయ్య, పద్మశ్రీ స్థానం నరసింహారావు, శ్రీ దైతా గోపాలం, శ్రీ ఉప్పులూరి సంజీవరావు శ్రీ ముంజులూరి కృష్ణరావు, శ్రీ కందుకూరి అంజాప్రసాద్ (ఏలూరు) శ్రీ పీసపాటి నరసింహమూర్తి, శ్రీ కృత్తివెంటి వెంకట సుబ్బారావు, శ్రీ వేమూరి రామారావు, శ్రీ సి.ఎస్.ఆర్.ఆంజనేయులు, డాక్టర్ గోవిందరాజుల వెంకటసుబ్బారావు, శ్రీ బసవరాజు వెంకట సుబ్బారావు, శ్రీ వి. సూరిబాబు మున్నగువారు.

స్త్రీ కళాకారులు: శ్రీమతి పసుపులేటి కన్నాంబ శ్రీమతి పి.భానుమతి, శ్రీమతి పూర్ణిమ, శ్రీమతి వి రాజేశ్వరి, శ్రీమతి శాంతకుమారి, శ్రీమతి కృష్ణవేణి, శ్రీమతి అంజలీదేవి, పువ్వుల అనసూయ సుభద్రాదేవి శ్రీమతి కె. సావిత్రి, మరథి కమలాదేవి మొదలగువారు

నిర్వాహకులు: సర్వశ్రీ నాగయ్య, అక్కినేని నాగేశ్వరరావు, ఎమ్. లింగమూర్తి, రేలంగి వెంకటరామయ్య, ఎన్.టి. రామారావు మొదలగువారు.

నిర్వహణకులు: సర్వశ్రీ బి.ఎన్.రెడ్డి కె.వి. రెడ్డి, వేదాంతం రాఘవయ్య, పి. పుల్లయ్య మొదలగువారు.

నాటక రచయితలు: సర్వశ్రీ రాముల సచ్చిదానందశాస్త్రి, కొప్పరపు సుబ్బారావు, పింగళి నాగేంద్రరావు, ఆచార్య ఆత్రేయ, ఊటుకూరి సత్యనారాయణరావు, సోమంచి యజ్ఞన్నశాస్త్రి మొదలగువారు.

భారతీయనృత్యకారులు: సర్వశ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి, ఉదయశంకర్ భోలానాథ్‌శర్మ, నటరాజ రామకృష్ణ, డి.వి. సంపత్కుమార్, వెంపటిపెదసత్యం, శ్రీమతి తారాచౌదరి, వైదేహి సోదరీమణులు మొదలగువారు.

అంతర్జాతీయఖ్యాతిపొందిన అమర నటశేఖరుడు బళ్ళారి రాఘవాచార్యుల స్మారక చిహ్నంగా ఒక నాటకశాల నిర్మించడానికయి 1945లో విజయవాడలో-ఏమీ ఖర్చులేకుండా ఉచితముగా భూమిని మంజూరుచేయడము ఎంతో కొనియాడదగిన విషయము. డైరెక్టరు వి. శాంతారాం ఆ నాటకశాలకు పునాదిరాయి వేశారు. కాని ప్రభుత్వశాఖలలో ఏవో ఆంతరంగికమైన చిక్కులవల్ల ఆ నిర్మాణ కార్యక్రమం ఇంతవరకు ఒక అడుగైనా ముందుకు వెయ్యలేదు. అప్పటినుంచి ప్రభుత్వంతో ఎన్నో ఉత్తర ప్రత్యుత్తరాలు, మంతనాలలో రాయబారాలూ పరిషత్తు జరుపుతూ వచ్చింది కాని, ఇంకా ఆమోదముద్ర పడలేదు. ఈ విషయములలో ప్రభుత్వపు ఆమోదముద్ర త్వరగా పడగలదని పరిషత్తు ఆశిస్తున్నది.

పరిషత్తు ప్రస్తుత పరిస్థితి అత్యున్నత స్థితికి కారకులు కార్యదక్షులూఅయిన శ్రీ ఎమ్ ఆర్. అప్పారావు, శ్రీ వసంత సూర్యచంద్రరావు, శ్రీ కాల వెంకట్రామయ్యలు అవిరళ కృషి కావిస్తున్నారు.

ఇంతవరకు పరిషత్తు ప్రభుత్వము నుంచి ఏ విధమైన ఆర్థిక సహాయమూ పొందలేదు. తాను పోగుచేసుకొన్న నిధులపైనే ఆధారపడుతూ వచ్చిన పరిషత్తుకు ప్రభుత్వంనుంచి వచ్చే ధన సహాయము ఎంతైనా అభిలషణీయం.

# భవానీపేటలో ఖండసారి చక్కెరమిల్లు ప్రారంభం

## అధికోత్పత్తి సాధనకై ముఖ్యమంత్రి ప్రబోధం

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, డిసెంబరు 18

ఎక్కువ పంటను పండించి దేశంలో ఆహారకొరత తీర్చుటకు రైతులు గట్టిగా కృషిసల్పవలెనని కృషిలో నాస్తిదుర్భిక్షమనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ అన్నారు. రైతులకు సత్వర సహాయం లభించడం లేదని ఆయన విచారం వెలిబుచ్చారు. విదేశద్రవ్యం కొరతవల్ల ఎరువులు తగినంతగా తెప్పించుకోలేక పోతున్నామనీ అయినా కేంద్ర ప్రభుత్వము ఎక్కువ ఎరువులను సరఫరా చేయుటకు తగుశ్రద్ధ చూపుచున్నదనీ శామారెడ్డి జిల్లాలోని భవానీపేట గ్రామములో ఖండసారి చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ శాసు బ్రహ్మానంద రెడ్డి గత బుధవారంనాడు పేర్కొన్నారు.

ఈ సంవత్సరము పంటలు విపరీతముగా దెబ్బతిన్నాయనీ వేరుశనగ పంట బొత్తిగా నాశనమైనదనీ ఇటువంటి క్లిష్టమైన రోజులు నా ఎరుకలో లేవనీ ప్రస్తావించి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిజామాబాద్ జిల్లాలో పంట కొంత వరకు గుడ్డిలో మెల్లగా ఉందనీ అన్నారు.

భారీచక్కెరఫ్యాక్టరీలవల్ల ఎక్కువ లాభము ఉన్నదనీ చిన్న ఫ్యాక్టరీలవల్ల నష్టమేఉన్నా ప్రోత్సహించక తప్పదనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మెట్టప్రాంతాల నుంచి 90 శాతము శాసన సభ్యులు ఎన్నుకోబడ్డవారు గనుక మెట్టభూములు అభివృద్ధిపట్ల వారికి శ్రద్ధఉండడం సహజమనీ ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి 1966-67లో వేయి గ్రామాలకు సప్లయి చేయగలమనీ మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి నిమిత్తం 8 వందల లక్షలు కేటాయించామనీ ఆహార అభివృద్ధికి ఎల్టిక్రిక్ పంపులపై 50 శాతం సబ్సిడీ ఇవ్వగలమనీ సమితి స్థాయిలో ట్రాక్టర్ యూనిట్ అవసరమనీల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకుద్వార 120 లక్షలదాకా ఋణాలు లభించగలవనీ ముఖ్యమంత్రి తెలియజేశారు. బ్రాంచిబాండ్లను ప్రజలువిరివిగా కొనవలయుననీ, దేశరక్షణకు అన్ని విధాల త్యాగము చేయుటకు సిద్ధంగా ఉండవలెనీ దేశక్షేమమే ప్రజాక్షేమమనీ దేశాభివృద్ధి ప్రజాభివృద్ధియనీ ముఖ్యమంత్రి శ్రీ శాసు బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎల్టిక్రిసిటీ బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. నరసింగరావు సభకు అధ్యక్షత వహించారు. నిజామాబాద్ జిల్లాలో బి. కిషన్‌లాల్ ఖండసారి ఫ్యాక్టరీ మొట్టమొదటిసారి నెలకొల్పబడినది. ఇప్పుడు ఖండసారి ఫ్యాక్టరీలసంఖ్య 12నకు పెరిగినదనీ ఆయన అన్నారు.

రాజా శ్రీరాంచంద్ర రెడ్డిస్వాగతోపన్యాసమిస్తూ ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి కృషిజరిగి కాంగ్రెసు పార్టీలోఐకమత్యం ఏర్పడినదన్నారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, యం. యల్. ఏ. అగు డా॥ కె. వి. రెడ్డి ఉపన్యసిస్తూ రైతులు చెరకు పంటను పండించుటకు చిన్న చిన్న ఫ్యాక్టరీలు అవసరమనీ, పెద్ద ఫ్యాక్టరీలకన్న చిన్న ఫ్యాక్టరీలలో చక్కెర దిగుబడి తక్కువనీ, ఖండసారి చక్కెర ఎగుమతులకై ప్రభుత్వం 2 వేల టన్నులు అనుమతి ఇచ్చినదనీ, మెట్ట ప్రాంతాలలో ఖండసారి ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇవ్వవలయుననీ, రైతులకు ఖండసారి మిల్లుయజమానులు చెరకు రేటు సరిగా ఇవ్వవలయుననీ ఆయన అన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాంతపు ప్రజలు నిజాంసాగర్‌లో నీటి కొరత వల్ల ఆందోళన చెందుతున్నారనీ, బావులు త్రవ్వుకొనుటకు ఎలక్ట్రిక్ పంపులు పెట్టుకొనుటకు తగు సహాయము ఇవ్వవలయుననీ విద్యుత్తును పంటలు పండించుటకు త్వరగా సప్లయి చేయవలయుననీ అన్నారు.

యం. యల్. ఏ. శ్రీ రాంగోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ ఖండసారి మిల్లుల వల్ల రైతులకు లాభము ఉన్నదనీ, రైతులు దీక్ష వహిస్తే పంట ఎక్కువ పండగలదనీ దేశములోని ఆహార కొరత ఇక ఉండబోదనీ దేశము ఎదుర్కొనుచున్న విపత్కర సమయములో ప్రజలు తమ సమస్యలను తామే ఎదుర్కొనవలయుననీ, వృక్షములను పెంచవలయుననీ, ఎరువును తమంతట తామే తయారుచేసుకొనవలయుననీ, కొద్దిభూమిలో ఎక్కువ పంటపండిస్తే దేశానికి తోడ్పడువారగుదురనీ ఆయన అన్నారు. శామారెడ్డి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. రాజారెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం కూడా సమర్పించారు.

సమితి రక్షణ కమిటీ నిర్ణయము ప్రకారం 10000 గ్రామముల బంగారు బాండ్లను సమకూర్చుటకు సమితిసభ్యులు, ప్రముఖులు సహకరించేస్తున్నారు.

జోగిపేట యం.యల్.ఏ. శ్రీమతి యస్.యల్. దేవి కృతజ్ఞతలు చెప్పినారు.


నేటినుండి గురువారం వరకు
ప్రతిరోజు ఉ॥ 11-00 కు
ప్రత్యేక ఆట:
## ప్రేమ
తా॥ నాగేశ్వరరావు, భానుమతి, రేలంగి.
కమల్- బాలర్‌ఘాట్, హైదరాబాద్



డిసెంబర్ 14 నుండి 18 వరకు
ఉ॥ 11-15 గంటలకు
ప్రత్యేక ఆటలు:
## నవగ్రహ పూజామహిమ
తా॥ కాంతారావు, రాజనాల, వాసంతి, రేలంగి.
ఆషాఢాకిస్
శాలిబండ, హైదరాబాద్



4వ సంయుక్త వారం
అనన్యసామాన్యమైన చరిత్రను గడించిన అసమాన పౌరాణిక గాథాచిత్రం
శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:
## శ్రీసింహాచల క్షేత్ర మహిమ
(తెలుగు)
(వరాహనరసింహస్వామి మాహాత్మ్యం)
దర్శకత్వం: బి. వి. ప్రసాద్
సంగీతం: టి. వి. రాజు

తా॥ కాంతారావు, రేలంగి, చలం, రాజనాల, నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, ఇ. వి. సరోజ,
కమల్ హైదరాబాద్
రాజేశ్వర్ సికింద్రాబాద్
రోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు లక్ష్మి-వరంగల్ ప్రభాత్-నిజామాబాద్
—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్



ప్రేక్షకులచే థియేటర్లు నిండిపోవుచున్నవి...
దీపక్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్
ప్రతిరోజు 8 ఆటలు: 2-45, 6-00, 9-30
నటరాజ్‌లో అఖరు 3 రోజులు మాత్రమే
మరియు రాజరాజేశ్వరి-వరంగల్

అంతర్ కళాశాలల క్రికెట్:

## న్యూసైన్స్ కళాశాలకు రంగారెడ్డి ట్రాఫీ

హైదరాబాద్, డిసెంబరు 13

ఇక్కడ ముగిసిన అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంటు ఫైనల్స్‌లో న్యూసైన్స్ కళాశాల జట్టు ప్రస్తుత ఛాంపియన్లయిన ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంపస్ జట్టును ఓడించి రంగారెడ్డి ట్రాఫీని ప్రథమ పర్యాయముగా గెలుచుకొన్నది. స్కోరు వివరాలు ఈ విధంగా వున్నాయి:- న్యూసైన్సు కళాశాల: 210, 151. ఉస్మానియా కాంపస్: 182, 141.

రంజీ ట్రాఫీ మ్యాచ్:

## ఆంధ్రపై మద్రాసు గెలుపు

ఏలూరు, డిసెంబరు 13

ఇక్కడ ఆంధ్ర, మద్రాసు జట్లకు మధ్యజరిగిన రంజీ ట్రాఫీ దక్షిణ మండలం ఛాంపియన్‌షిప్ మ్యాచ్ ఒకదానిలో మద్రాసు జట్టు 188 పరుగుల అధిక్యంతో గెలుపు సాధించింది.

స్కోరువివరాలు:- మద్రాసు 207, 212 (అయిదు వికెట్లకు డిక్లేర్ చేయగా) ఆంధ్ర:108, 128.

## పాఠశాలల క్రికెట్ టెస్టు "డ్రా"

బొంబాయి, డిసెంబరు 13

మనదేశంలో పర్యటిస్తున్న లండన్ పాఠశాలల క్రికెట్ జట్టుకూ ఆఖిల భారత పాఠశాలల క్రికెటు జట్టుకూ మధ్య ఇక్కడ మూడు రోజుల పాటు జరిగిన మొదటి టెస్టు మ్యాచ్ "డ్రా"తో ముగిసింది.

స్కోరువివరాలు:-అఖిలభారతపాఠశాలలు: 295, 114 (నాలుగువికెట్లకు డిక్లేర్ చేయగా).

లండన్ పాఠశాలలు: 175, 98 (ఎనిమిది వికెట్లనష్టానికి)

రాష్ట్ర టేబిల్ టెన్నిస్ టోర్నమెంటు:

## కాజింఅలీకి రెండు బిరుదాలు

హైదరాబాదు, డిసెంబరు 13

ఇక్కడ వై.ఎం.సి.ఎ. లో జరిగిన రాష్ట్రటేబిల్ టెన్నిస్ టోర్నమెంటులో మీర్ కాజింఅలీ రెండు బిరుదాలను సాధించాడు.

వివిధ పోటీల ఫైనల్స్ ఫలితాలు ఈ విధంగా వున్నాయి.

పురుషుల సింగిల్స్:- కాజింఅలీ ఆజమ్‌ను 21-16, 21-19 25-23 స్కోరుతో ఓడించాడు.

పురుషుల డబుల్స్:- రాంధీర్‌రెడ్డి మోహనరావులు కాజమ్, పొకతలతో ఓడిపోయారు. స్కోరు:- 21-12, 21-16.

మహిళల సింగిల్స్:- యాస్మీన్ జ్యోతిపై 21-19, 21-12, 21-18 స్కోరుతో విజయం పొందింది.

జూనియర్ సింగల్స్:- దిలీప్‌రాజ్ లలిత్‌మోహన్‌ను ఓడించాడు. స్కోరు:- 21-11, 21-16, 21-11.

విద్యామంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర టేబిల్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కిస్ వందనసమర్పణం చేశారు.

నగరంలో అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ టెస్టు

జుగోస్లావియా, ఇండియా జట్లకు మధ్య రెండవ అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ టెస్టు ఇక్కడ ఎగ్జిబిషన్ క్లబ్బులో ఈనెల 17వ తేదీన జరుగుతుంది. అంతర్జాతీయ జట్లలో జుగోస్లావియా జట్టు అయిదవ స్థానం పొందింది.

## అఖిలభారత పోలీసు క్రీడోత్సవాలు

హాకీ, వాలీ బాల్‌లలో ఆంధ్ర ఆధిక్యం

తిరువేంద్రం, డిసెం 13

ఇక్కడ జరుగుతున్న అఖిల భారత పోలీసు క్రీడోత్సవాల (దక్షిణ మండలంలో ఆంధ్ర జట్టు హాకీ, వాలీ బాల్‌లలో తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నది. హాకీలో మద్రాసును 1-0 స్కోరుతో ఓడించగా, వాలీబాల్‌లో కేరళను ఓడించింది-

ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌ను మద్రాసు ఆంధ్రను 2-1 స్కోరుతో ఓడించి నిలబెట్టుకున్నది.

ఆసియా బాస్కెట్ బాల్:

## ఇండియాకు 7 వ స్థానం

కౌలాలంపూర్, డిసెం 13

మూడవ ఆసియా బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా సాధారణస్థానాలను నిర్ణయించే నిమిత్తము ఇక్కడ జరిగిన ఒకమ్యాచ్‌లో ఇండియాజట్టు దక్షిణవియత్నాం జట్టును 88-76 స్కోరుతో ఓడించి నప్పిడియరీ టోర్నమెంట్‌ను గెలుచుకోడం ద్వారా ఏడవస్థానాన్ని ఆక్రమించింది జపాన్‌కు ఆసియా బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్పు

కౌలాలంపూర్, డిసెం 13

ఇక్కడ జరిగిన మూడవ ఆసియా బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ ఫయినల్స్ మ్యాచ్‌లో జపాను కొరియాను 69-63 స్కోరుతో ఓడించి కొత్తగా ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నది. ఆట సగంలో 31-22 స్కోరుతో జపాను ఆధిక్యంలో ఉంది.

## ఆఖరి టెస్టులో రష్యన్‌ల విజయం

బొంబాయి, డిసెం 13

రష్యన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఎలెవన్, అఖిలభారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఎలెవన్‌కు మధ్య ఇక్కడ జరిగిన వాలుగవది చివరిది అయిన టెస్టు మ్యాచ్‌లో 1-0 స్కోరుతో రష్యన్ జట్టు విజయం పొందింది. ఈగోల్ ఆట పూర్వార్ధంలో లభించింది.

రాష్ట్ర బాక్సింగ్ జట్టు

హైదరాబాదు, డిసెం 13

చక్రధర్‌పూర్, కలకత్తాలో డిసెంబరు 15 నుంచి 19వ తేదీవరకు జరగనున్న జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనగల ఆంధ్రప్రదేశ్ జట్టు సభ్యుల పేర్లను ఇక్కడ ప్రకటించారు. తొమ్మిదిమంది సభ్యులు వుండగల ఈ బృందంలో ఇద్దరు కళాశాల విద్యార్థులు, వారు వీరు: నాజిర్ బేగ్, అబ్దుల్ రహీం (మహబూబ్ కళాశాల) జట్టులోని మిగతా సభ్యులు: జి బి రాయ్ (ఫ్లయి), ఎస్. డేనియల్ (బాంధమ్), బి ఎస్. రాజ్‌పూత్ (ఫెదర్), జాల్ బహదూర్ (లైట్) ఎం.ఎస్ నరసింహులు (లైట్ వెల్టర్) నాజిర్ బేగ్ (వెల్టర్), అబ్దులు రహీం (లైట్ మిడిల్), అర్జునరావు(మిడిల్) పాల్ బూత్ (లైట్ హెవీ)

శ్రీ జి. టి. మూర్తి మేనేజరుగా, శ్రీ శ్రీనివాసన్ శిక్షకుడుగా జట్టు వెంట వెళ్ళుతారు- రాష్ట్ర బాక్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అహమద్ మొహియొద్దీన్ జాతీయసమాఖ్య సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తారు

చెడుగుడు పోటీలు

కాడికొండ, డిసెం 13

రాష్ట్ర చెడుగుడు పోటీలు గుంటూరు జిల్లా కాడికొండలో జరిగిన 7వ తేదీన ప్రారంభమవుతాయి ఎంట్రీలను డిసెంబరు 25వ తేదీ వాటికి శ్రీ జి. వి. కృష్ణారావు పేరిట రు.7ల ఫీజుతోసహా పంపించాలి.

జపాన్‌పై ఇండియా విజయం

హిస్సార్, డిసెం 13

గత సాయంత్రము ఇక్కడ జరిగిన నాలుగవది, కడపటిది అయిన టెస్టు మ్యాచ్‌లో భారత హాకీ జట్టు విజయం హాకీ జట్టుజపాన్‌పై సాధించింది.

---

ఐ.ఎన్.టి.యు.సి, 13 వ వార్షిక సమ్మేళనం

రాయపూర్, డిసెం 13

ఐయన్.టి.యు.సి. 13 వ వార్షిక సమ్మేళనం బిలాయ్‌లో డిసెంబరు 24 నుండి27వరకూజరుగుతాయి. ఇందులో మధ్యప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ వి.వి. ప్రాచిడ్ అధ్యక్షతన స్వాగత సమితి ఏర్పడింది.



తిరుమలైశ్రీ తిరుపతి దేవస్థానంవారు ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి ఈనెల 11వ తేదీన బంగారాన్ని ఇస్తున్నదృశ్యం.

## 'కూర్కా' చౌక దుంపపంట

ఆహార ధాన్యాల సరఫరా బాగా క్లిష్టతరమవుతున్న ఈ సమయములో కూరగాయలను, తదితర ప్రత్యామ్నాయ ఆహారపదార్థాలను మనం ఎక్కువగా ఉపయోగించవలసి ఉంటుంది. దుంపకూరలను పండించడం ద్వారా ఈలోటును చాలా భాగం భర్తీ చేయవచ్చును.

పౌష్టికశక్తిలో బంగాళా దుంపతో సమానమై అంతకంటె చౌకగాను విరివిగాను దొరవు అన్ని వాతావరణ పరిస్థితులలోను పండే "కూర్కా" దుంప ఉత్పత్తిని ఆంధ్రప్రదేశ్‌లో కూడా వ్యాప్తిలోకి తీసుకొని రావలసి ఉన్నది.

ప్రస్తుతం ఈదుంపను విరివిగా కేరళ రాష్ట్రములోను, పుణే, ఫుణా రాష్ట్రాలలోను పండిస్తున్నారు. సిలన్ మలయా, జావాలలో కూడా దీనిని ఎక్కువగా పండిస్తున్నారు బాగా నీటి సదుపాయం ఉన్నట్లయితే దీనిని ఏ ప్రదేశంలోనయినా వాతావరణ పరిస్థితులే విధముగాఉన్నా దీనిని పండించవచ్చును. దుంపలను పాతిగాని, తీగల ద్వారాగాని, పిలకల ద్వారా గాని కూర్కాను వ్యాప్తి చేయవచ్చును. అయితే సాధారణముగా పిలకల ద్వారానే దీనిని పండిస్తారు.

కేరళ రాష్ట్రములో ఏప్రిల్ నుండి అక్టోబరువరకూ కూర్కా పంటకాలం నైరృతి ఋతుపవనాల వలన వర్షాలు ప్రారంభించగానే కూర్కా విత్తనపు కొమ్ములను మళ్ళలో పాతుతారు. మళ్ళను తయారుచేయడానికి భూమిని 6 నుండి 12 అంగుళాల లోతువరకూ త్రవ్వి 8 నుండి 6 అడుగుల వెడల్పు 6నుండి 9 అంగుళాల ఎత్తు వుండేటట్లు కావలసిన పొడవులో మట్టిని సర్దుతారు ఈమళ్ళకుచుట్టూ నీటివడుపునకు అనువుగా మురుగుకాలువలను తయారు చేస్తారు. వర్షాలు ప్రారంభంకాగానే విత్తనపుకొమ్ములను 6 నుండి 9 అంగుళాలఎడంలో 1 న్నర అంగుళాలలోతున మళ్ళలోపాతుతారు. ఇవి 10-15రోజులలో మొలకెత్తి, 15-20 రోజులలో నాటడానికి వీలుగా పిలకలు సిద్ధమౌతాయి. పశువులమూత్రముమిశ్రమంలో కలిపి, ఈమళ్ళలో చల్లుతారు. కర్రెలు బూడిదనుచల్లి కొంతవరకూ అంతర కృషికూడాచేస్తారు. ఈవిధముగాచేయడంవలన శీఘ్రముగా మొలకెత్తి, మంచి పిలకలు తయారౌతాయి.

కూర్కా పిలకను పాతడానికి భూమిని బాగా దున్ని, గిట్టనుతోలి పెద్దపెద్దమళ్లను తయారు చేయాలి. వీటిని పైనమళ్ళు తయారు చేసినట్లే చదునుగా తయారుచేయాలి. వీటిని గట్లపైపాతే పద్ధతిని అవలంబించినట్లయితే పైభాగములో 1 న్నర అడుగులు, క్రిందిభాగములో 2 అడుగులు వుండేటట్లు గట్లను 1న్నర అడుగుల ఎత్తులో తయారు చేయాలి గట్టుకు గట్టుకు మధ్యదూరంలో 2-3 అడుగులు వుండాలి. బాగా చేరికిన పశువులపెంట ఎకరానికి 10టన్నులవరకూ వేయాలి.

మే-జూన్ మాసాలలో 4నుండి6అంగుళాల ఎత్తువరకూ పెరిగి 4,5ఆకులు వేసిన పిలకలను 9అంగుళాల ఎడంలో 2-3అంగుళాల లోతులోను పాతాలి. విత్తనంవేసినమడిలో బాగా ఎరువువేసినట్లయితే 6 అంగుళాల ఆకువ్యాయములు పిలకలను తియవచ్చును. మొదట రెండు నెలల భూమిలో ప్రారంభించి ఒకటిన్నరనుండి రెండునెలలలో ఒకఎకరంనేలలో కూర్కా పిలకలను పాతవచ్చును. ఈవిధముగా పాతిన పిలకలు రెండుమూడు వారాలలో నాటుకొని పిలకలుపెట్టడం ప్రారంభిస్తాయి.

వీటిని పాతిన మూడువారాల తరువాత ఒకపర్యాయము. నెల తరువాత ఒకపర్యాయము కలుపు తీయాలి. ఆ తరువాత కూర్కాఆకులు బాగాపెరిగి క్రింద కలుపు లేకుండా చేస్తాయి. కలుపుమొక్కలు పెరుగకుండా కుళ్ళిన ఆకులను, ఇతర సేంద్రియ పదార్థాలను వేయవచ్చును. ఎకరానికి 60-65 మణుగుల పశువుల పెంటను విడిగాగాని, 12-20 మణుగుల కరల బూడిదతో కలిపిగాని వేయడంవలన మంచి ఫలితాలు వుంటాయి- స్వల్పముగా అమోనియం సల్ఫేటును వేయడం వలన మంచి ఫలితాలు కలిగాయి. ఊరతీసి, ఎరువువేసిన తరువాత పైపైన మట్టిని త్రవ్వడం మంచిది దీని వలన దుంపలు యెక్కువగా పట్ట ఉండడానికి అవకాశం కలుగుతుంది పుష్కళముగా వర్షాలు లేనిచోట నీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

అక్టోబరు అఖరు వారములో గాని. నవంబరు మొదటి వారములో గాని కూర్కా దుంపలను త్రవ్వితీయవచ్చును. ఆకులు పసుపువర్ణంగామారి, వాడిపోవడం పంట సిద్ధమయినట్లు గుర్తు- దుంపలు నేల పై పైనవే వుండటంవలన తొళ్ళికలతో వీటిని త్రవ్వితీయడం సులభం- ఎకరానికి 8 నుండి 6 టన్నులవరకూ దిగుబడి వస్తుంది- కూర్కాదుంపలను బాగా గాలి తగిలే చల్లని ప్రదేశములో పరచి, పైన ఒక అంగుళం మందములో పరిశుభ్రమైన పొడిఇసుకతో కప్పడం మంచిది.

ఇతర దుంప కూరల రుచికంటె కూర్కా దుంపలరుచి ఇంకా బాగుంటుంది. బంగాళా దుంపలలో వలెనే దీనిలోకూడా పోషకపదార్థాలు బాగా వున్నాయి. బంగాళా దుంపలో వలెనాక దీనిలో బాగా ఇనుప లవణాలు వున్నాయి. దీనిని ఇతర దుంప కూరలవలెనే ఉడకబెట్టి కాని, కాల్చి కాని, వేపిగాని తినవచ్చును. పెండలము, చిలగడ దుంపలు, కందలో కంటె కూర్కాదుంపలో మాంసకృత్తు లెక్కువగా వున్నాయి. బంగాళా దుంప, కందదుంపలలో కంటె దీనిలో ఖనిజపదార్థాలు యెక్కువగా వున్నాయి- బంగాళా దుంపలకంటె చవుకగా లభించి, వాటికిమించిన పౌష్టిక శక్తినిచ్చే కూర్కాను కేరళలో బీదప్రజల బంగాళాదుంప అంటారు.

## వనౌషధి: సర్వగంధి

పాముకాటువల్ల అనేకమంది మరణించుచున్నట్లు రోజూ పత్రికలలో చదువుతూనేవున్నాము. హిమాలయా పర్వతాలలో పెరిగే రక్తవర్ణం కలిగిన ఒక మొక్క వేరును పాముకాటుకు మనపూర్వులు వాడేవారు. దీనికి వారు "సర్పగంధి" అని పేరుపెట్టారు సుమారు 3000సంవత్సరాలుగా ఈఔషధిలువ యయటి ప్రపంచానికి తెలియదనే చెప్పాలి.

16 వ శతాబ్ది తొలి సంవత్సరాలలో "రావుల్ఫ్" అనే జర్మన్ వైద్యుడు కొన్ని వైద్య పరిశోధనలనుచేయడానికి తూర్పుదేశాలు పర్యటించారు. ఈ సర్పగంధిని ఐరోపా ప్రపంచానికి అందజేసినది ఈయనే. తరువాత ఇది యూరప్ దేశంలో ప్రవేశపెట్టబడినది. ఈ ఓషధికి "రావుల్ఫియా" అనే పేరు ఈయన జ్ఞాపకార్థమై పెట్టబడింది మొదట శాస్త్రజ్ఞులు దీని గుణాలను గురించి అంతగా నమ్మలేకపోయారు

1931లో ఒక భారతీయ వైద్యుడు సర్పగంధి వేళ్లు రక్తపుపోటు వ్యాధిని నివారించడానికి బాగా పనిచేస్తాయని ఒక బ్రిటిష్ పత్రికలో వ్రాశారు. ఈ వ్యాసం అనేక ప్రముఖ శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించింది. వారు దీనినిఉపయోగించి రక్తపు పోటును తగ్గించడములో అద్భుతమయిన విజయాలను సాధించారు. సర్పగంధి వేళ్లలో యే పదార్థం ద్వారా ఈ ఫలితాలు వస్తున్నాయో కనుగొనాలని స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ శాస్త్రజ్ఞులు అనేక పరిశోధనలను చేశారు 'రెసర్పిన్' అనే పదార్థము దీనికి కారణమని వీరు కనుగొన్నారు.

ఆ తరువాత ఆకుపురుపైన మనుష్యులపైన జరిపిన పరిశోధనల ఫలితముగా రెసర్పిన్ శక్తివంతమయిన ఔషధమని తేలింది. ఆ తరువాత సెర్పాసిల్ అనే పేరుతో. దీనిని విళ్ళల రూపములో విక్రయించడం మొదలు పెట్టారు ఈ ఔషధము రక్తపు పోటుతోనూ, మానసిక వ్యాధులతోనూ బాధపడుతూన్న వేలకొలది రోగులకు వరప్రసాదముగా తయారయింది. ముఖ్యముగా ధనవంతులలో రక్తపు వ్యాధికి ఎక్కువమంది గురికావడంవల్ల సర్పగంధి వారికి అత్యంత ఉపయోగకరంగా ఉంటూంది.

ఇటీవలనే సర్పగంధిని కేరళ రాష్ట్రములో కాకాడీ ప్రాంతపు అడవులలో 600 ఎకరాల భూమిలో వేశారు. ఇంత భారీయెత్తున సర్పగంధిని ప్రపంచములో మరెక్కడా పెంచటంలేదు. ఈమొక్కకు వెచ్చని వాతావరణము, తేమ కావాలి. అటవీ ప్రాంతాలలో ఇటువంటి వాతావరణము ఉన్నచోట ఇది బాగా పెరుగుతుంది. కొద్దిగా నీడ వుండేచోట నీటి పారుదల వసతి బాగా ఉన్నట్లయితే ఈ మొక్క ఎంతో బాగా పెరుగుతుంది. ఇసుక కలసిన బంకమట్టి నేలలు వీటికి అనువయినవి. విత్తనాల ద్వారాగాని, వేళ్ళను ముక్కలుగా కోసి పాతడం ద్వారాగాని, కొమ్మలద్వారాగాని ఈ మొక్కలను వ్యాప్తిచేయవచ్చును వారు మొక్కలద్వారా పెరిగిన చెట్టు మంచివీళ్లను పెట్టినట్లు అనుభవంద్వారా తెలిసింది. బాగా లావుగా వుండే వేళ్ళకంటె మధ్యస్థంగా ఉండే వేళ్ల ద్వారా మంచి మొక్కలు తయారవుతాయి. అతి సన్నని వేళ్ళను పాతటం మంచిదికాదు.

సర్పగంధి గింజలు చాలా చిన్నవిగా ఉంటాయి నూటికి 80 నుండి 50 వరకూ మొలకెత్తాయి. ఒక ఎకరం నేలలో పాతడానికి సాధారణంగా ఐదారు పౌన్లు విత్తనాలు కావలసి వుంటుంది. ఈ విత్తనాలను ఐదారు సెంట్లు భూమిలో చల్లాలి. విత్తనాలను మడిలో వత్తగా చల్లాలి.మడిని 1 నుండి 1న్నర అడుగుల లోతువరకూ బాగా త్రవ్వి కంపోస్టు ఎరువును వేయాలి. మళ్ళను 6 అంగుళాల ఎత్తు ఉండేటట్లు అనుకూలమైన విస్తీర్ణములో నర్సాటు చేయాలి. ఏప్రిల్-మే మాసాల తరువాత కొలి వర్షము పడగానే విత్తనాలను చల్లవచ్చును. విత్తనపు పైభాగపు పొర గట్టిగావుండటంవలన రాత్రి పూర్తిగా నీటిలో నానవిచ్చి మర్నాడు చల్లాలి. విత్తనానికి విత్తనానికిమధ్య 2 నుండి 3అంగుళాల ఖాళీ ఉండేటట్లు చల్లి, పైన 1/4 అంగుళంనుండి 1/2 అంగుళం మందములో మట్టినికప్పాలి. గింజలు 4 నుండి 6 వారాలకి కాని మొలకెత్తవు.నారుకూడా ఆలస్యంగా పెరుగుతుంది. జూలై-ఆగస్టునాటికి 3 నుండి 4అంగుళాల ఎత్తువరకు మాత్రమే పెరుగుతుంది 2మాసాలపాటు నిలవఉంచినవిత్తనాలు 100కి 75వంతులవరకూ మొలకెత్తుతాయని తేలింది.

నారు మొక్కలను పాతేభూమిలో ఎకరానికి 10నుండి 15 బళ్ళ పశువుల పెంటనుగాని, కంపోస్టు ఎరువునుగాని వేయాలి నారుమడినుంచి తీసినారు మొక్కలవేళ్ళు తెగిపోకుండా జాగ్రత్తగా పైకితీయాలి లాటిని '1×1' లేక 2'×1' దూరములో పాతాలి. వర్షాలు సరిగా లేనప్పుడు నీటిపారుదల సౌకర్యం కలిగించాలి. నీటిమట్టా కలువు మొక్కలులేకుండా జాగ్రత్త పడాలి.వర్షాకాలములో ఈ మొక్కలు అతి శీఘ్రముగా పెరుగుతాయి. కేరళ రాష్ట్రములో నైఋతి ఋతుపవనములవలన వర్షములు కురిసి తరువాత ఒక పర్యాయమూ, ఈశాన్య ఋతుపవనములవలన వర్షములు కురిసిన తరువాత ఒక పర్యాయమూ ఏడాదికి రెండు సార్లు ఈ మొక్కలు పూతపూస్తాయి. జూలైనుండి మార్చివరకూ సర్పగంధి పండ్లు మగ్గడం మొదలుపెడతాయి మగ్గిన పండ్లను పంటనేలోని విత్తనాల కొరకు జాగ్రత్తపెట్టాలి.

సర్పగంధి కొమ్మలూ, ఆకులూ కూడా విలువైనవి. ఇవికూడా ఔషధముగా ఉపయోగింపబడుతాయి. సర్పగంధి ఉత్పత్తిలో ప్రపంచంలో కేరళదే అగ్రస్థానము ఇతర ప్రాంతాలలో కూడావేసి, దీని ఉత్పత్తిని బాగా ఎక్కువవేసినట్లయితే కొద్దిసంవత్సరాలలోనే ప్రపంచ వాణిజ్య రంగములో ఇది ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఈ ఓషధియొక్క విలువ సరిగా తెలియక రైతులు ఇంతవరకూ దీనిని భారీయెత్తున పెంచటంలేదు. వ్యవసాయ శాఖవారు కూడ తగిన శ్రద్ధ తీసుకొని రైతులకు విత్తనాలనూ, తదితర వస్తువులనూ సరఫరా చేసినట్లయితే అతి కాలంలోనే సర్పగంధి విస్తృతముగా పండించబడుతుంది.

మనదేశములో ఆహారధాన్యాలను పండించుటకు అనువుకాని భూమిఎంతో ఉన్నది. దీనిని అనేకరకాల ఓషధులను పండించడానికి ఉపయోగించవచ్చును. వీటిద్వారా మనకు సరిపడే అనేకరకాల ఓషధులు ఉత్పత్తిఅయే అవకాశము ఎంతోఉన్నది-మన నాయకులయిన గాంధీజీ, నెహ్రూ సర్పగంధి యొక్క గుణాలను ఎంతగానో పొగిడారు ఇది ఉపశమనకారిగా, రక్తపు పోటును తగ్గించే ఓషధిగా, మనోవ్యాధులను కుదిర్చే మందుగా పాటిలేది అనతికాలంలోనే దీనిని మనదేశములో విస్తృతముగా పండించి విదేశాలకు కూడా భారీయెత్తున ఎగుమతిచేసే ఏర్పాటును మనం చేయాలి.

(ఐ. సి. ఎ. ఆర్.)

## మైనరుఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ

విశ్రవల అంచనాల సంఘం సూచనలు

హైదరాబాదు, డిసెం 13

మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులకు, యింతకు పూర్వం వాటికి కేటాయించిన సొమ్మును బట్టి కాక అవి యెంతవరకు వినియోగించబడుతున్నాయన్న దానిని అనుసరించి సొమ్మును కేటాయించాలని. అవి ఒక వేళ సక్రమంగా వినియోగించబడక పోతున్నట్లయిన అందుకు గల కారణాలను దర్యాప్తు జరిపించాలన్న సూచనను రాష్ట్రప్రణాళికాశాఖ ఇవాల్యుయేషన్ కమిటీ అంగీకరించింది.

మైనరు ఇరిగేషన్ పనులకు కేటాయించిన సొమ్ము వాడుకొనుటకు ఒక సంవత్సర కాల వ్యవధి ఇవ్వాలని, అంతే కాని ఆర్థిక సంవత్సరాంతములోపల వాడుకొనకపోయిన ఆ నిధులు మురిగి పోకాయన్న నియమాన్ని సడలించాలన్న సూచననుకూడా ఇవాల్యుయేషన్ కమిటీ అంగీకరించింది.

చెరువుల మరమ్మతులు చేయించటంతోపాటు, ఆ చెరువుకు నీరుచేర్చే వాగుకు కూడా మరమ్మతులు చేయించాలని కూడా సూచించారు.

కాలువలకు అస్తులిచ్చే చుట్టుడు, ఒక్కొక్క కాని కింద కనీసం రెండు ఎకరాలు సాగవుతున్నదా లేదా అని చూడాలనికూడా కమిటీసూచించింది.

భూగర్భజల నిధుల పరిమితివలన భూగర్భ పరిశోధనా శాఖవారు 2 జిల్లాలలో సర్వే పూర్తిచేశారు. మిగిలిన జిల్లాలలో కూడా సర్వేను త్వరితగతిని పూర్తి చేయాలని కోరారు

నిధుల కేటాయింపులో ఒక జిల్లాకు మరొక జిల్లాకు మధ్యలో వ్యత్యాసము కనబడుతూందనీ, ఇందువల్ల విమర్శలు వస్తున్నాయి కనుక, నిధుల కేటాయింపునకు తగిన నిబంధనలను రూపొందించాలని కూడా ఈకమిటీ పంచాయత్ రాజ్ డిపార్టుమెంటు కార్యదర్శికి సూచించింది.

ప్రతి 5 సంవత్సరాలకొకసారి మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు మరమ్మతులు చేయించాలనికూడా సూచించింది.

---

## నాణెం వెయ్యగానే టెలివిజన్ కార్యక్రమం

బ్రిటన్‌లో జనవరి 7న ప్రారంభం

లండన్, డిసెం 12

చందాదారులు అరలో నాణెం వెయ్యగానే ప్రత్యేక టెలివిజన్ కార్యక్రమాలు ప్రసారయ్యే పద్ధతి జనవరి 7న బ్రిటన్‌లో ప్రారంభమవుతుంది "పే టివి" అనేకన్ సార్టియమ్ వారానికి సుమారు 50 గంటలు ఈ ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారము చేస్తుంది. ప్రారంభంలో యీ కొత్త టెలివిజన్ ప్రసారాల పద్ధతి లండన్‌లోని వెస్టుమిన్‌స్టర్, సౌత్‌హార్క్ ప్రాంతాలకు పరిచయమవుతుంది. ఆ తరువాత ఉత్తర ఇంగ్లండ్‌లో యీ పద్ధతి అమలులోకి వస్తుంది.

ఈ ప్రత్యేక కార్యక్రమాలలో నూటికి 90 వంతులు దేశంలో ప్రదర్శితమవుతున్న ఫిలిమ్‌లుంటవి. టెలివిజన్ సెట్‌కు అమర్చి ఉంచే మీటరులో 2 షిల్లింగుల నాణెం వెయ్యగానే ప్రత్యేక కార్యక్రమం ప్రసారమవుతవి.

హిందూ మహాసముద్రంలో ఆంగ్లో-అమెరికన్ సైనిక స్థావరం

కొలంబో, డిసెం 13

హిందూ మహాసముద్రములోని డిగోగార్సియా ద్వీపంలో ఆంగ్లో-అమెరికన్ సైనిక స్థావర నిర్మాణాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని సిలోన్ ప్రభుత్వాన్ని ఆఫ్రికా ఆసియా సమైక్యతాసంఘం సిలోన్ వాళ్ళ కోరింది. ఈ సంఘం అకర్రాజ్య సమితి ఈ స్థావర నిర్మాణాన్ని వ్యతిరేకించుటకు తీర్మానించడాన్ని ఆహ్వానించింది.


## తుది వేలం అమ్మకం

జంటనగరములకు కీలకప్రదేశమైన దిక్కడపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంవద్దవున్న రెండు, రెండంతస్తుల బంగ్లాలు నెంబరు 1-8-481/1/2/8 లను 19-12-65 ఆదివారం ఉ॥ 10-00 గం॥ స్వాధీనములో తుదిగాను, విడిగాను వేలం ద్వారా అమ్మబడును.

ఆంధ్రజనత ఆక్షనీర్స్
సుల్తాన్ బజార్, బడీచావిడిరోడ్,
హైదరాబాద్.
ఫోన్: 45872

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(రీజనల్ ఆఫీస్)

ఆంధ్రప్రదేశ్‌లోని ఫుడ్ కార్పొరేషన్ డిపోలలో లభించుచున్నట్టి చెడిపోయిన ఆహార ధాన్యాల అమ్మకమునకు "ఆమోదించబడిన పార్టీలు"గా గంజి మరియు ఎరువుల స్టాక్స్ పశువు ఆహారం/కోళ్ళ ఆహారంలో ప్రముఖ కొనుగోలుదార్లు/డీలర్లు/మాన్యుఫ్యాక్చరర్స్ రిజిస్టర్‌కు ఉద్దేశించబడినది. ఆమోదించబడిన పార్టీలుగా రిజిస్టర్ కాదలచినట్టివారు ఇతర వివరములకు తమ దరఖాస్తులను రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌కు పంపవలెను.

కె. వి. నటరాజన్
రీజనల్ మేనేజర్

నేటి రాత్రి

అడుగడుగునా అనుమానాస్పదములతో నిండిన హత్యానేరపు గాథా చిత్రం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

## గుమ్నామ్

(తుస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తారాగణం: మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్‌బోస్, మదన్‌పురి.

దర్శకత్వం: రాజానవాతే — సంగీతం: శంకర్ జైకిషన్

## నౌరంగ్ ప్యారడైజ్

హైదరాబాద్ — నికింజాబాద్

రోజు 4 ఆటలు 12.30, 3.30, 6.30, 9.30

రీగల్ — రమేష్
బొరంగాబాద్ — నిజామాబాద్
విజయ రిలీజ్



17-12-65 న గొప్ప విడుదల

కమల్ టాకీస్-హైదరాబాద్

ఒడలు పులకింపజేసే సాహసోపేతమైన కత్తియుద్ధాలు, శ్రవణపేయమైన సంగీతం; మనోహరమైన నృత్యాలు, ఆకర్షణీయ సన్నివేశాలుగల మహోజ్వల చిత్రం

కత్తిపట్టిన రైతు (తెలుగు)

తా॥ ఎమ్. జి. రామచంద్రన్, పద్మిని, రాజసులోచన.

ప్రతిరోజు 3 ఆటలు. 3-30, 6-00, 9-30

—ఉదయశ్రీ విడుదల



17-12-65 శుక్రవారం మ॥ 12-15కు

గొప్ప విడుదల

ఎంతోకాలం నుండి ఎదురుచూస్తున్న అత్యుత్తమ చిత్రం

చేతన్ ఆనంద్స్:

* హఖీఖత్ *

రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం

తా: ధర్మేంద్ర, బలరాజ్‌సహాని, జయంత్, చాందుస్మాని, నూతనసటి ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్ — సంగీతం: మదన్ మోహన్ — లిరిక్స్: కైఫీ ఆజిమ్

రాయల్ — పైదరాబాద్
నటరాజ్ — సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

మరియు

గుల్జార్ — బొరంగాబాద్
న్యూమదన్ — గుల్బర్గా
రఘువీర్ — పర్భణి

తదుపరి మార్పు: అలంకార్ — లాతూర్, హబీబ్ — నాందేడ్, పిక్చర్ ప్యాలెస్ — నిజామాబాద్

చంద్రకాంత్ — చా